విశాఖపట్టణం
మంగళవారం 5 మే 2026

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 101 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



## కేరళలో మూడు సీట్లు గెల్చుకున్న బిజెపి

2

# మమత కోట బద్దలు

## 15 ఏళ్ల తృణమూల్ అధికారానికి తెర

### బెంగాల్‌లో భారీ మెజారిటీ సాధించిన కమలదళం



**పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనను కమలం పార్టీ కూలదోసింది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు పొరపాటని రుజువు చేస్తూ ఊహించని విజయం దక్కించుకుంది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలన్న 'దీదీ'మమతా బెనర్జీ ఆశయం నెరవేరలేదు. 'మా, మాటీ, మానుష్'నినాదాన్ని ఈసారి బెంగాలీలు విశ్వసించలేదు.**

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:



34 ఏళ్లపాటు అవిచ్ఛిన్నంగా సాగిన కమ్యూనిస్టుల పరిపాలనను అంతం చేసి 2011లో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన మమతా బెనర్జీ 15 ఏళ్ల తర్వాత పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలను నిర్దేశించడంలో ప్రధానంగా ఐదు కారణాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల్లో మహిళలు, ముస్లింలు, వలసదార్లు, హిందూ మతస్థులైన మథువా సామాజికవర్గం, బీజేపీ యంత్రాంగం ..మిగతా 2లో





### మోదీ దార్శనికతపై

# అపార నమ్మకం

### ఐదు రాష్ట్రాల ఫలితాలే నిదర్శనం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

(అమరావతి - జయజయ హే)

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ ఓటు ద్వారా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే 'వికసిత భారత్' లక్ష్యానికి ..మిగతా 2లో

# విజయ్ సంచలన చరిత్ర

### తమిళనాట విజయ్ దిగ్విజయం... దిగ్గజ పార్టీలు పతనం



( ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశంలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల్లో భాగంగా జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. అయితే ఈ ఫలితాల్లో అందరి అంచనాలను తారుమారు చేస్తూ సినీ నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో కొనసాగుతోంది. మొదటి నుంచీ తమిళగ వెట్రి కళగం తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. సుమారు 50 ఏళ్లుగా తమిళ రాజకీయాలను శాసిస్తున్న డీఎంకే , ఏఐఏడీఎంకే వంటి చారిత్రక పార్టీలను వెనక్కి నెట్టి విజయ్ పార్టీ అగ్రస్థానంలో నిలిచింది.

ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం, టీవీకే 110 అసెంబ్లీ స్థానాల్లో కొనసాగుతుండగా డీఎంకే కూటమి 71 స్థానాల్లో ఉంది. ఇక ఏఐఏడీఎంకే నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి 53 అసెంబ్లీ స్థానాల్లో కొనసాగుతుంది. వీరందరిలో చూసుకుంటే పార్టీని ..మిగతా 2లో

# సీఎం స్టాలిన్ ఓటమి

### తమిళనాట ఘోర పరాభవం

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)



తమిళనాట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎమ్‌కే అధినేత స్టాలిన్ ఓటమిని చవిచూశారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన స్టాలిన్.. టీవీకే పార్టీ నేత వీఎస్ బాబు చేతిలో ఓటమి చెందారు. 9 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. వీఎస్ బాబుకు 82 వేల పైచిలుకు ఓట్లు రాగా, స్టాలిన్‌కు దాదాపు 73 వేల ఓట్లు పోలయ్యాయి. అన్నాడీఎమ్‌కేకు చెందిన సంతానకృష్ణన్ దాదాపు 14 వేల ఓట్లతో మూడవ స్థానానికి పరిమితమయ్యారు. 1996 తరువాత డీఎమ్‌కే అధినేతకు ఓటమి ఎదురు కావడం ..మిగతా 2లో

# కేరళ సీఎంగా కేసీ వేణుగోపాల్?

### పదేళ్ల సుదీర్ఘ విరామం తరవాత పగ్గాలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కేరళం లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికార పగ్గాలు చేపట్టనుండటం ఖాయమైంది. కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం కేరళంలోని 140 స్థానాల్లో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్‌ను దాటడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా, ముఖ్యమంత్రి రేసులో ముగ్గురు కాంగ్రెస్ నేతలు పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, అసెంబ్లీలో విపక్ష నేత వీడీ సతీశన్, పార్టీ కేరళం విభాగం మాజీ అధ్యక్షుడు ..మిగతా 2లో




# ఇక వానలే...!

### మే నెలలో భీకర వర్షాలు... వాతావరణ శాఖ హెచ్చరికలు




(విశాఖపట్నం - జయజయహే)

భారత వాతావరణ శాఖ ఒక సంచలన ప్రకటన విడుదల చేసింది, మే 2026లో దేశవ్యాప్తంగా వాతావరణంలో ఊహించని మార్పులు చోటుచేసుకుంటాయని అంచనా వేసింది. సాధారణంగా ఈ నెలలో భానుడి భగభగలు, వడగాలులు ఎక్కువగా ఉంటాయి. అయితే, రాబోయే మే నెలలో ఎండల తీవ్రత కంటే వర్షాల ప్రభావమే ఎక్కువగా ఉ ండబోతోందని ఐఎండీ స్పష్టం చేసింది. 1971 నుండి 2020 మధ్య సగటు వర్షపాతం 64.1 మిల్లీమీటర్లు కాగా, ఈసారి అది గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో తీవ్రమైన ఎండలకు బదులుగా ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయి. వాయువ్య, మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతాయి. అయితే, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండవచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. మే 3 నుండి 6 మధ్య పంజాబ్, హర్యాణ, మధ్యప్రదేశ్, పశ్చిమ హిమాలయ ప్రాంతాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయి.

# మమతా బెనర్జీకి షాక్..

### భవానీపుర్‌లో ఓటమి



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

బంగాల్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో భవానీపుర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆమె, బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో ఓడారు. ఉత్కంఠగా సాగిన ఈ పోరులో ..మిగతా 2లో

# మమత కోట బద్దలు

మొదటి పేజీ తరువాయి...

కీలక పాత్ర పోషించింది. రాష్ట్రంలో తమ పార్టీకి ప్రధాని మోదీ ఏకైక ఆకర్షణగా నిలిచారు. ప్రచారంలో అంతా తానై వ్యవహరించారు.

పార్టీకి ఆయనే అతిపెద్ద ఆశాకిరణంగా మారారు. గెలుపు బాధ్యతను భుజాన వేసుకొని పనిచేశారు. పార్టీ యంత్రాంగాన్ని ముందుకు నడిపించారు. విజయంలో ఆయనకు సింహభాగం వాటా దక్కుతుందని బీజేపీ శ్రేణులు అంటున్నాయి. మరోవైపు స్ట్రీట్ ఫైటర్ అనే ఇమేజ్‌తో సీఎం

మొదటి పేజీ తరువాయి...

మమతా బెనర్జీ దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అయితే, ఈసారి తన రాజకీయ జీవితంలోనే అత్యంత కఠినమైన పరీక్షను ఎదుర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడం, ఎస్ఐఆర్ ద్వారా 90 లక్షల ఓట్లు తొలగింపునకు గురికావడం, హిందూ ఓటు బ్యాంకు బీజేపీ వెనుక సంఘటితం కావడం, శాంతి భద్రతలు దిగజారడం వంటివి తృణమూల్‌ను ఓడించాయి.



**మహిళలు**

బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఇన్నాళ్లూ మహిళలే వెన్నుముకగా నిలిచారు. ఆ పార్టీ వరుసగా మూడుసార్లు గెలిచిందంటే మహిళల ఆదరణే ప్రధాన కారణం. వారి సంక్షేమం కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చింది. ఇందులో ముఖ్యమైనది 'లక్ష్మీ భండార్'. ఈ పథకం కింద పేద మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేశారు. చదువుకొనే బాలికలను ప్రోత్సహించడానికి, బాల్య వివాహాలను అరికట్టడానికి కన్యాశ్రీ పథకాన్ని అమలు చేశారు. కానీ, కోల్‌కతాలో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటన టీఎంసీ సర్కార్‌పై మాయని మచ్చగా మిగిలిపోయింది.

రాష్ట్రంలో మహిళలపై వేధింపులు పెచ్చుమీరాయి. దీంతో ప్రభుత్వంపై మహిళల్లో వ్యతిరేకత పెరిగింది. పరిస్థితిని గమనించిన బీజేపీ మహిళలను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేసింది. తాము అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తామని, వారి సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చింది. మేనిఫెస్టోలో మహిళా సంక్షేమ పథకాలు ప్రకటించింది. అంతేకాకుండా ఆర్‌జీకర్ ఆసుపత్రి ఘటనలో బలైపోయిన విద్యార్థిని తల్లిని బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దించారు. ఇవన్నీ బీజేపీ పట్ల మహిళల్లో సానుకూలత పెంచాయి.

**ముస్లింలు**

బెంగాల్ జనాభాలో ఏకంగా 27 శాతం ఉన్న ముస్లింలు ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారారు. వారంతా తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి గట్టి మద్దతుదార్లు. 30 శాతం నుంచి 90 శాతం దాకా ముస్లిం జనాభా ఉన్న నియోజవకర్గాలు 146 ఉండగా, 2021లో టీఎంకే 131 స్థానాలు గెల్చుకుంది. గత 15 ఏళ్లుగా మెజార్టీ సీట్లు దక్కించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్(ఎన్ఆర్‌సీ) వంటి ముస్లింలలో భయాన్ని పెంచాయి. బెంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ పరిణామాల వల్ల ముస్లింలు ఈసారి కూడా అండగా నిలవడంతో దీదీ పార్టీ చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు గెల్చినట్లు స్పష్టమవుతోంది. మైనార్టీల అండ లేకపోయినా హిందువులు తమకు అనుకూలంగా ఓట్లు సంఘటితం కావడం బీజేపీకి కలిసొచ్చింది.

**వలసదార్లు**

బెంగాల్‌లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక స్థానికులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం పరిపాటి. ఈ వలసదార్లు అత్యంత ప్రభావవంతమైన వర్గంగా మారిపోయారు. చాలాస్థానాల్లో ఫలితా లను నిర్దేశించేది వారేనంటే అతిశయోక్తి కాదు. ఈసారి ఓటర్ల జాబితాలో పేర్లు ఉండటానికి, చట్టబద్ధమైన నివాసితులుగా గుర్తింపు పొందడానికి ఓటు వేయడం తప్పనిసరి అనే ప్రచారం జరిగింది. అందుకే ఇతర రాష్ట్రాల్లో ఉన్న బెంగాలీ వలస కార్మికులు, ఇతర వృత్తి నిపుణులు ఓటు వేయడానికి పెద్ద సంఖ్యలో సొంత రాష్ట్రానికి తిరిగి వచ్చారు. స్థానికంగానే ఉ ద్యోగా లు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ బీజేపీ ఇవ్వ డం వలసదార్లను ఆకర్శించింది. అందుకే వారు ఆ పార్టీకి అనుకూలంగా ఓటు వేసినట్లు తెలుస్తోంది.

**మథువాలు**

దళితులైన మథువాలు హిందువులే. వీరు రాష్ట్ర జనాభాలో 17% దాకా ఉంటారు. బీజేపీకి మద్దతుగా నిలిచారు. పొరుగుదేశాల్లో మత హింసకు గురై శరణార్థులుగా వచ్చిన మథువాలకు భారత పౌరసత్వం కల్పిస్తామని బీజేపీ ప్రకటించింది. బెంగాల్‌లో అట్టడుగున ఉన్న బీజేపీ గత ఎన్నికల్లో ప్రతిపక్ష స్థానానికి చేరుకోవడానికి కారణం మథువాల మద్దతే. ప్రస్తుత ఎన్నికల్లోనూ వారు బీజేపీని బలపర్చారు.

**బీజేపీ యంత్రాంగం**

బెంగాల్‌లో అధికారమే లక్ష్యంగా బీజేపీ పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చాపకిందనీరులా చొచ్చుకొచ్చారు. గత రెండేళ్లుగా ఇంటింటి ప్రచారం, ప్రతి ఓటర్‌ను కలవడం వంటి కార్యక్రమాలతో పార్టీని బలోపేతం చేశారు. బూత్‌స్థాయిలో ప్రచారానికి బీజేపీ అగ్రనేతలు సైతం తరలిరావడం గమనార్హం.



## పట్టణంలో మురికి కాలువల ముప్పు

### అంటూ వ్యాధులకు ఆహ్వానాలు వీది రొచ్చులు

### అధికారుల ఆలస్యానికి నిజ స్వరూపాలు ఈ కాలువలు

**టెక్కలి మే 4 జయ జయహే**

టెక్కలి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో వేసవి అలసటతో పాటు ప్రతినిత్యం మురికి కాలువల దుర్వాసనలతో స్థానికులకు అంటువ్యాధులకు ఆహ్వానాలు పలుకుతున్నాయి. అధికారులకు పలు విన్నపాలు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు అలసత్వంతో పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ తో పాటు ప్రతి వీధిలోను కాలువలు చెత్తాచెదారంతో నిండి మురికి నీళ్లు నిలిచిపోయి దుర్వాసనలు క్రిమి కీటకాలు పెరిగి స్థానికుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని శ్రీకాకుళం జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజ్ చిట్టిబారికి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ కాలనీలోని ఏడువ వీధితో పాటు మరికొన్ని వీధుల్లో కాలువలు చెత్తతో పేరుకుపోయి మురికి బురదలు మట్టి , ఇతరాత్ర పేరుకుపోయిన వ్యర్థపదార్థాలు, తొలగించకపోవడంతో మురికి నీళ్లు వెళ్లేందుకు మార్గము లేక కాలువలు మూసుకుపోయి దుర్వాసనలు ఎక్కువై స్థానికులకు నానా ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు, చిన్న పెద్దలకు ఇబ్బంది కలిగించే మురికి కాలువలను శుభ్రం చేయకపోతే అంటు వ్యాధులు ప్రబలి రోగాలు భార్యను ప్రజలు పడతారని లింగరాజ్ తో పాటు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థలో పేరుకుపోయిన చెత్తలను తక్షణమే తొలగించి పరిసరాల పరిశుభ్రతకు చేయూతనివ్వాలని స్థానికులు షేక్ తులసి, షేక్ రంజాన్, గడియారం ప్రకాష్, సరస్వతి, బగాది వనజాక్షి, ధర్మాన భానుమతి, సత్తారు పార్వతి , వాన మంగమ్మ తదితరులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మమతా బెనర్జీకి షాక్..

మొదటి పేజీ తరువాయి...

సువేందు 15105 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో అధికారం కోల్పోయి షాక్‌లో ఉన్న టీఎంసీకి భారీ షాక్ తగిలినట్లైంది! ఈ ఎన్నికల్లో మమతకు 58812 ఓట్లు రాగా, సువేందుకు 73917 ఓట్లు వచ్చాయి. దీంతో బీజేపీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ఈ కోలాహలం మధ్యలోనే సువేందు ఎన్నికల అధికారుల నుంచి తన గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. కాగా, 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ సువేందు అధికారి, మమతను ఓడించారు. ఆ ఎన్నికల్లో నందిగ్రామ్ నుంచి పోటీలో ఉన్న మమతపై సువేందు సుమారు 19 వందల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఇలా వరుసగా రెండు ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఓడించిన సువేందు జాయింట్ కిల్లర్‌గా నిలిచారు.



## మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం

### నిడదవోలులో సంబరాలు

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా నిడదవోలు గణపతి సెంటర్‌లోని బీజేపీ స్థూపం వద్ద సంబరాలు ఘనంగా నిర్వహించారు బీజేపీ నాయకుడు బండి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు ముదునూరు వెంకట కిషోర్ రాజు, సీనియర్ నాయకులు నీలం రామారావు, గుడ్ల గోవింద్, నరేష్, ఏంసీ డైరెక్టర్ సతీష్, సూరిబాబు, లకోజి సాయి, వేదుల జనార్ధన్, బాబి, దేవి పాపారావు, చింతం బాలాజీ, బండి సూర్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేరళలో మూడు సీట్లు గెల్చుకున్న బిజెపి

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

కేరళలో పదేళ్ల తర్వాత భాజపా ఖాతా తెరచింది. నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. తమకు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్, సీపీఎంలు చేసిన వ్యాఖ్యలకు ఈ ఫలితాలే సమాధానమని కాషాయ పార్టీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తాను పోటీ చేసిన కంజిరప్పల్లిలో మూడో స్థానంలో నిలిచారు. నేమోం స్థానంలో రాజీవ్ చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్‌లో బీబీ గోపకుమార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాళకూటంలో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ 428 ఓట్ల తేడాతో గట్టెక్కారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తొలిసారి 2016లో ఓ సీటు సాధించింది. నేమోం నియోజకవర్గం నుంచి సీనియర్ నేత రాజగోపాల్ గెలిచారు. 2021లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో మొత్తం 140 స్థానాలు ఉండగా.. తాజా ఫలితాల్లో 102 స్థానాల్లో విజయంతో యూడీఎఫ్ సెంచరీ కొట్టినట్లయ్యింది. 2021 ఎన్నికల్లో 62 స్థానాల్లో గెలిచిన ఎల్డీఎఫ్.. ఈ సారి 35కే పరిమితమైంది. ధర్మదం నుంచి పోటీ చేసిన సీఎం పినరయి విజయ్ 19,247 ఓట్ల తేడాతో గెలుపొందారు.



## విజయ్ సంచలన చరిత్ర

మొదటి పేజీ తరువాయి...

స్థాపించిన కేలవం 27 నెలలకే ఎన్నికల్లో పోటీ చేసిన విజయ్ తన తొలి ఎన్నికలోనే 100కి పైగా సీట్లను సొంతం చేసుకున్నాడు.

1977లో సినీ ఇండస్ట్రీ నుంచి రాజకీయాల్లోకి వచ్చి ఎంజీఆర్ ఎలాగైతే ప్రకంపనలు సృష్టించారో, మళ్ళీ 49 ఏళ్ల తర్వాత 2026లో విజయ్ కూడా అలాంటి ప్రభంజనాన్ని సృష్టిస్తున్నారు. సుమారు 60 ఏళ్ల తర్వాత తమిళనాడులో ద్రావిడ పార్టీలు కాకుండా మరో పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు ముందడుగులు వేస్తున్నాడు. అనుకున్నట్టు కేవలం టీవీకే మాత్రమే ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మాత్రం తమిళరాజకీయాల్లో దళపతి విజయ్ మరోసారి చరిత్ర సృష్టించినట్టే.

**మూడో స్థానానికి పడిపోయిన డీఎంకే**

ఇప్పటికే పదేళ్లపాటు తమిళనాడులో చక్రం తిప్పి.. మరోసారి అధికారంలోకి రావాలనుకున్న డీఎంకేకు టీవీకే విజయ్ ఊహించని షాక్ ఇచ్చారు. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం డీఎంకే ఎవరూ ఊహించని విధంగా మూడో స్థానానికి పడిపోయింది. డీఎంకేను ఓడించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని భావించిన ఏఐఏడీఎంకే రెండో స్థానంలో నిలిచింది. ద్రావిడ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదిగిన టీవీకే మాత్రం మెజారిటీ స్థానాల్లో విజయం దిశగా దూసుకుపోతుంది.

## మోదీ దార్శనికతపై అపార నమ్మకం

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు.

**'సబ్ కా సాథ్' నినాదం అమలు..**

'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా అమలవుతోందని సీఎం కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతివర్గానికీ అందేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమిని మరింత ఐక్యంగా, బలంగా మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.

## సీఎం స్టాలిన్ ఓటమి

మొదటి పేజీ తరువాయి...

ఇదే తొలిసారి. వీఎస్ బాబు గతంలో డీఎమ్‌కే, ఏఐఏడీఎమ్‌కే పార్టీల్లో సేవలందించారు. 2006-11 మధ్య పురసవల్కం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2011 వరకూ డీఎమ్‌కే ఉత్తర చెన్నై డిస్ట్రిక్ట్ సెక్రటరీగా కూడా ఉన్నారు. 2011 నాటి ఎన్నికల్లో కొళత్తూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. ఆ ఎన్నికల్లో సీఎం స్టాలిన్‌కు మెజారిటీ తగ్గడంతో విమర్శల పాలయ్యారు. అనంతరం అన్నాడీఎమ్‌కేలో చేరారు. ఈ ఏడాది నటుడు విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీలో చేరారు. ఇక తాజాగా ఎన్నికల్లో టీవీకే పార్టీ ప్రస్తుతం 100కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

## కేరళ సీఎంగా కేసీ వేణుగోపాల్?

మొదటి పేజీ తరువాయి...

రమేష్ చెన్నితాల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రమేష్ చెన్నితాల సీనియర్ మాత్రమే కాకుండా కేసీ వేణుగోపాల్, సతీశన్ కంటే కూడా ఎక్కువ రాజకీయ అనుభవం కలిగి ఉన్నారు. వేణుగోపాల్ వయస్సు 63 ఏళ్లు కాగా, సతీషన్ 62లోకి అడుగుపెట్టారు. చెన్నితాల ఈనెలలో 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నారు. ఈ ముగ్గురూ నాయర్ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం. కేరళ జనాభాలో సుమారు 12 శాతం మంది నాయర్ సామాజిక వర్గం వారున్నారు.

**కేసీ వేణుగోపాల్**

కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా రాహుల్ గాంధీకి విశ్వసనీయ నేతగా కేసీ వేణుగోపాల్‌కు పేరుంది. కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో అసంతృప్తి నేతలను కలుపుకొని వెళ్లి పార్టీని ఏకతాటిపైకి తేవడంలో కీలక పాత్ర పోషించారు. అయితే కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా గత ఏడేళ్లలో ఆయన పలు విమర్శలు ఎదుర్కొన్నారు. విద్యార్థి నేతగా కేరళలో తన రాజకీయ జర్నీని ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో, కేంద్రంలో గతంలో మంత్రి పదవులు చేపట్టారు. ప్రస్తుతం లోక్‌సభ ఎంపీగా ఉన్నారు.

**వీడీ సతీశన్**

కేరళంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే సీఎం పదవికి సతీశన్ కీలక పోటీదారు. విపక్ష నేతగానే కాకుండా ఎన్నికల్లోనూ ఆయన గత ఐదేళ్లుగా కీలంగా వ్యవరించారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను గట్టి సవాళ్లు విసిరి ఆయనను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అయితే నాయర్ కమ్యూనిటీలో ఆయన కంటే రమేష్ చెన్నితాలకే ఎక్కువ ఆదరణ ఉంది.


**రమేష్ చెన్నితాల**

కేరళ కాంగ్రెస్ నేతల్లో సీనియర్ నేత రమేష్ చెన్నితాల. ముఖ్యమంత్రి అయ్యేందుకు కూడా ఇదే ఆయనకు చివరి అవకాశం. పాలనాపరమైన అనుభవంతో పాటు పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో సమర్థుడనే పేరుంది. యూడీఎఫ్ కూటమిలోని పార్టీలు కూడా ఆయనను బలంగా విశ్వసిస్తుంటాయి. తాజా ఎన్నికల్లో ఆయన క్యాంపెయిన్ కమిటీకి సారథ్యం వహించారు. కాంగ్రెస్ సాంప్రదాయం ప్రకారం తొలుత కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో పార్టీ అధిష్టానం నియమించిన కాంగ్రెస్ పరిశీలకులు సమావేశమవుతారు. వారి అభిప్రాయలను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్తారు. అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై అగ్రనాయకత్వం నిర్ణయం తీసుకుంటుంది. మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఎవరికైతే ఉంటుందో వారికే సీఎం పగ్గాలు అప్పగించే అవకాశాలు ఉంటాయి.

# ఆ చిరుద్యోగి అలా బరితెగించడానికి కారకులెవరో...!

- స్టాఫ్ నర్సు అంతు చూస్తానని చెప్పినా పట్టదెందుకో
- లంచాలు తీసుకుని పోస్టింగ్‌లు ఇచ్చేయడమే కారణమా
- రోజూ తాగి వచ్చి ఉద్యోగులపై దందా చేసినా పట్టించుకోరా
- డీఎం అండ్ హెచ్‌ఓ నిర్వాకంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

**జయ జయహే బ్యూరో - విశాఖపట్నం**





ఓ రెగ్యులర్ చిరుద్యోగి తాగి విధులు నిర్వహిస్తేనే ఆయన్ని సస్పెండ్ చేస్తారు. ఇంకా పద్ధతి మార్చుకోకపోతే ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగిస్తారు. కానీ ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి విధులకు డుమ్మా కొట్టినా...తాగి ఆఫీస్‌కొచ్చి అక్కడి స్టాఫ్ నర్సులపై విరుచుకుపడినా సంబంధిత అధికారులు గుట్టు బయటకు చెప్పకుండా అందినంతా అందుకుని ఆ వ్యక్తికి ఎక్కడ ఉద్యోగం కావాల్సిస్తే అక్కడ ఇచ్చేస్తున్నారు. సాధారణంగా మిగిలిన ప్రభుత్వ శాఖల్లో అయితే ఉద్యోగం పీకి పొమ్మంటారు. కానీ ఘనత వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు మాత్రం స్టాఫ్ నర్సులతో ఓ ఆట ఆడుకుంటున్న ఔట్‌సోర్సింగ్ మేల్ నర్సింగ్ ఆర్డర్లీ(ఎంఎనఓ)ను మాత్రం అందలమెక్కిస్తున్నారు. అందుకే ఆ చిరుద్యోగికి అంత బరితెగింపు. స్టాఫ్ నర్సుల అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నా వారంతా భయపడి పోలీసులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఆయన రాజకీయ పలుకుబడి ముందు ఇవన్నీ దిగదుడుపే అయ్యాయి. బాధిత స్టాఫ్ నర్సులు అందించిన వివరాల్లోకి వెళితే.....!

బొడ్డు ప్రదీప్ అనే వ్యక్తికి సబ్బవరం ఆరోగ్య కేంద్రంలో ఎంఎనఓగా ఔట్ సోర్సింగ్ విధానంలో పోస్టింగ్ ఇచ్చారు. అయితే 143 జీవో ప్రకారం అక్కడ 14 మంది కన్నా ఎక్కువ సిబ్బంది కావడంతో అతడిని అక్కడి నుంచి పెనుగొల్లు ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. ఉద్యోగం పెనుగొల్లులో చేస్తే జీతం మాత్రం సబ్బవరం నుంచే ఇస్తారు. అయితే అక్కడ ఉద్యోగం చేయకుండా వైద్య సిబ్బందికి నరకం చూపించడంతో పాటు రాజకీయ పలుకుబడితో పాటు జిల్లా వైద్య అధికారులకు భారీగానే ముట్టజెప్పడంతో కే కోటపాడు దరి లంకవాని పాలెంకు బదిలీ చేశారు. అందుకు మానసిక వైద్యాలయంనకు చెందిన ఓ ప్రముఖ ఉద్యోగి కీలక పాత్ర పోషించారు. లంకవాని పాలెం అనేది ఆయన సొంతూరు కావడంతో అక్కడి నుంచి అసలు చుక్కలు చూపించడం మొదలెట్టాడు. పగలు ఎలాగూ పెద్ద పనేమీ ఉండదు కనుక నైట్ డ్యూటీ చేస్తూ డ్యూటీల్లో ఉన్న స్టాఫ్ నర్సులకు అండగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ సూచించడంతో మొదట్లో అలాగే అన్న ఆ ఎంఎనఓ అక్కడి నుంచి రాత్రి భోజనానికి అని ఇంటికి వెళ్లి డ్యూటీకి రాకపోవడం...పొద్దున్నే వచ్చి హంగామా చేసేయడం...రోగులను పట్టించుకోకపోవడం...డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్సులు చెప్పిన పనిని చేయకపోవడం...ఇలాంటి చేష్టలతో మెడికల్ ఆఫీసర్ అనకాపల్లి డీఎం అండ్ హెచఓకు సరెండర్ చేసేశారు. అక్కడి నుంచి అతన్ని వైజాగ్ డీఎం అండ్ హెచఓకి సరెండర్ చేసేశారు. అయితే మళ్లీ ఆయన నుంచి రూ. భారీగానే కాజేసి ఎలాంటి పనిష్మెంట్ ఇవ్వకుండా నాయనా...బుజ్జీ...అంటూ బుజ్జగించి మళ్లీ పెనుగొల్లు పోస్టింగ్ ఇవ్వాలంటూ వైజాగ్ డీఎం అండ్ హెచఓ అనకాపల్లికి పంపించారు. వాళ్లు మళ్లీ కొంత మొత్తం తీసుకుని లంకవాని పాలెం మళ్లీ పోస్టింగ్ ఇచ్చారు. దీంతో తన ఉద్యోగానికి ఎలాంటి ఢోకా లేదంటూ నమ్మకం పెంచుకున్నాక ఏకంగా ముగ్గురు స్టాఫ్ నర్సులపై తిరుగుబాటు మొదలెట్టాడు. మళ్లీ పాత విధానంలోనే శారీరకంగా...మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడని ముగ్గురు స్టాఫ్ నర్సులు నాగమణి, మణికుమారి, మంగదేవి సంయుక్తంగా అనకాపల్లి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చేస్తున్న తప్పులకు ఆరోగ్య కేంద్రాల్లోని ఉద్యోగులు ఎలా బలవుతున్నారో ఈ ఉదంతం నేర్పుతోంది. ఆదిలోనే ఆయనపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటే ఈ రాద్ధాంతం ఉండేది కాదని అంటున్నారు.



## బిజెపి విజయోత్సవ సంబరాలు

**అనకాపల్లి: మే 4 జయ జయహే**

ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయకేతనం ఎగరవేయడంతో అనకాపల్లి పట్టణంలో స్థానిక బిజెపి పార్టీ నాయకుడు జిల్లా అధ్యక్షుడు ద్వారపూడి పరమేశ్వరం ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో ర్యాలీ గా ఊరేగింపు చేస్తూ నాలుగు రోడ్డు జంక్షన్ లో విజయోత్స సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ద్వారపూడి పరమేశ్వరావు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల్లో బిజెపి ఎన్డీఏ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయకేతం ఎగరవేసిందని పశ్చిమ బెంగాల్లో 40 ఏళ్లుగా పాతుకుపోయిన కమ్యూనిస్టులు తృణమూల్ కాంగ్రెస్ ను అడ్రస్సు లేకుండా చేసిన పార్టీ అని వారు పేర్కొన్నారు. మోడీ పాలన పై దేశంలో అన్ని వర్గాలు చూస్తున్నాయని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిదే హవా అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, బిజెపి ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరావు, రామ్ నాయుడు, కర్రి రామకృష్ణ, నర్సింగ్ యాదవ్, నాగమణి సత్యవాణి , గాలిశ్రీను, శ్రీనివాసరావు, కొమ్మనాపల్లి సన్యాసిరావు, కాలేఈశ్వర్



## చెరుకు బిడ్డ నుండి గుమ్మ వరకు
# రింగ్ రోడ్డు నిర్మించాలి

**అనంతగిరి, జయ జయహే :**

అనంతగిరి మండలం, గుమ్మ పంచాయతీ, టీ డి పి. గ్రామ కమిటీ అధ్యక్షులు పి నాగేశ్వరావు మాట్లాడుతూ,చెరుకు బిడ్డ నుండి, వయా కరవేసు, కరకవలస, మద్దిపాడు, గుమ్మ వరకు రింగ్ రోడ్డు టిడిపి ప్రభుత్వం హయాంలో సెన్షన్ అయింది. కానీ గుమ్మ నుండి వయా మద్దిపాడు కరకవలస,పొర్లువలస,వరకు రోడ్డు పనులు అదృశ్యం అయ్యాయి అయితే కరవేసునుండి,చెరుకు బిడ్డ వరకు సుమారు రెండు కిలోమీటర్లు నిలిపివేయబడ్డాయి. అయితే ఈ రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మించలేదు రెండు కిలోమీటర్ల నిధులు దుర్వినియోగం అయినట్లే నని, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర వారికి ముందుగానే దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అని అన్నారు.

# పిడుగుపాటుకు గురై బాలిక మృతి

**డుంబ్రిగుడ: జయ జయహే.**




మండలంలోని కంద్రం పంచాయతీ సిందేరిగుడలో ఇదుకపాటుకు గురై బాలిక మృతి చెందిన విషాదకర సంఘటన. బాధిత గిరిజన బాలిక తండ్రి కోగేష్ తెలిపిన వివరాలు..కంద్రుం పంచాయతీ సిందేరిగుడ గ్రామానికి చెందిన సొంగుల దివ్య(13) అనే గిరిజన బాలిక తోడబుట్టిన అక్కతోపాటు తోటి స్నేహితురాలుతో కొంకొడికూర (ఆకుకూర) సేకరణ నిమిత్తం కొండకు వెళ్లింది. మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ఆ గ్రామంలో కురిసింది కొంకొడికూర(ఆకుకూర) సేకరణ అనంతరం ఇంటికి బయలుదేరే సమయంలో మార్గ మధ్యలో పిడుగుపడింది. బాధిత బాలిక సంఘటన స్థలంలోనే కుప్పకూలి పోయింది. భయంతో పరుగులు తీయగా సొంగుల మీరా అనే బాలికకు అస్వస్థతకు గురైంది. మిగిలిన తోటి స్నేహితురాలు పరుగులు తీసి బాధిత కుటుంబానికి సమచారం అందించారు. విగతా జీవిగా కుప్పకూలిపోయి పడిఉన్న బాలికకు ఆసుపత్రికి తరలించేందుకు 108కు సమాచారం అందించారు. అంబులెన్స్లో బాలికతోపాటు అస్వస్థతకు గురైన బాలికను డుంబ్రిగుడ పీహెచ్సీకు తరలించారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యాధికారి రాంబాబు పరీక్షించి నిర్ధారించడంతో కుటుంబీకులు బోరుమన్నారు అస్వస్థతకు గురైన బాలిక మీరాకు వైద్య చికిత్సలను అందిస్తున్నారు. బాధిత బాలిక డుంబ్రిగుడలోపి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతూ వేసవి సెలవులకు ఇంటికెళ్లింది పిడుగుపాటు రూపంలో చెల్లి మృతి చెందగా, పెద్ద కుమార్తె ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆ ఇంటా విషాదాన్ని నింపింది. బాధిత బాలిక తండ్రికి ఇద్దరు కుమార్తెలు కాగా ఇద్దరు కుమారులు ఉన్నారు.



# అమ్మవారి జాతరకు అందరూ సహకరించాలి

**మాడుగుల, మే 4 జయ జయహే**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ఈ ప్రాంత ఇలవేల్పు శ్రీ మాడుగుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర జూన్ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నందున జాతరకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు పూప్పాల అప్పలరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవమైన మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం ఆరున్నర గంటలకు అమ్మవారి పాదాలను ఆలయం నుండి తీసుకొని గ్రామంలో గల శతకం పట్టు వద్ద ఏడున్నర గంటలకు ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింద. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడినాయుడు, శివ కమిటీ సభ్యులు పి బలరాం, జొన్నపల్లి రమేష్, పాలకుర్తి క్రాంతి, ఎడ్ల నరసింహమూర్తి, గండి మణికంఠ, మామిడి సత్తిబాబు, పోలిమేర నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పెదకోట పంచాయతీలో ఘనంగా
# దోమతెరలు పంపిణీ

**అనంతగిరి, జయ జయహే**

అనంతగిరి మండలం పెదకోట గ్రామం నందు దోమతెరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సెక్స్ ఎస్సీ సెల్ ప్రధాన ప్రధాన కార్యదర్శి జే దేము డు, టిడిపి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు సిరగం ఈశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామస్తులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ఈ దోమతెరలను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సచివాలయం ఏఎన్ఎం, ఆశ వర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 45 కేజీలు వెండితో పరారైన వ్యక్తి

**అనకాపల్లి మే 4 జయ జయహే**

స్థానిక గవరపాలెం కి చెందిన ఆచారి లంగోజి అమ్మన్న బాబు అనే వ్యక్తికి అనకాపల్లి చెందిన ప్రముఖ బిల్డర్ సినీ నిర్మాత కాండ్రేగుల నాయుడు ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకంబిక అమ్మవారికి వెండి చీర తయారు చేయు నిమిత్తం 45 కేజీలు వెండిని ఆచారి లంగోజి అనే షరాబుకు ఇవ్వడం జరిగింది. సదరు ఆచారి కుటుంబ సభ్యులు దేవీ దేవతలకు వంశపారపరంగా వెండి వస్తువులు తొడుగులు తయారు చేస్తూ ఉండేవారని వారిపై ఉన్న నమ్మకంతో వెండి 45 కేజీలు ఇవ్వడం జరిగిందని సదరు ఆసామి కుటుంబంతో కనబడకుండా ఎవరికి చెప్పకుండా అనకాపల్లి గ్రామం నుండి వెళ్లిపోయినట్లుగా తెలిసి బాధితుడు కాండ్రేగుల నాయుడు అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి శ్రీనివాస్ కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, కేఎం నాయుడు, సూరిశెట్టి నరసింగరావు, సూరిశెట్టి ఉదయ్, సూరిశెట్టి శ్రీనివాసరావు ,కోలపర్తి శ్రీనివాస్ ,సూర్య ,రాజు ,రవి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు



## పెదకోట గ్రామ ప్రజలకు త్రాగునీటి
# సౌకర్యం మెరుగు

**అనంతగిరి, జయ జయహే**

అనంతగిరి మండలం, పెదకోట పంచాయతీ పేద కోట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కీలకంగా చేతిపంపు బోరు మంజూరు అయింది. ఈ సందర్భంగా సర్పంచ్ అన్నపూర్ణాదేవి, టిడిపి ఎక్స్ ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి జే. దేము డు, టిడిపి పంచాయితీ ప్రధాన కార్యదర్శి కే. గణేష్, శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్చార్జి సెక్రెటరీ పి నాగేంద్ర,పినకోట పంచాయతీ సెక్రెటరీ సతీష్,సచివాలయం గ్రామ పోలీస్ ఇంద్రజ, డిజిటల్ అసిస్టెంట్ పి భారతి, సచివాలయ సర్వేయర్, పంచాయతీ సచివాలయ సిబ్బంది, టిడిపి పంచాయతీ పార్టీ నాయకుడు , పార్టీ ప్రెసిడెంట్ సిరగం ఈశ్వరరావు, వైసీపీ కార్యకర్తలు, ఎక్స్ వాలంటరీ ఎస్ ఈశ్వరరావు, టి ఈశ్వరరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులకు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### రూ.లక్ష జరిమానా

**చోడవరం మే 4: జయ జయహే**

అనకాపల్లి జిల్లాలో గంజాయి అక్రమ రవాణా విక్రయాలకు పాల్పడే వారిపై అనకాపల్లి జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో, 2015లో చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులకు చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు సోమవారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. నిందితులకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించింది. వివరాలు పరిశీలిస్తే..2015 ఆగస్టు 7న చీడికాడ మండలం, బైలపూడి గ్రామ సమీపంలో 100 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తూ ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. అప్పటి ఎస్సై ఏ.కోటేశ్వరరావు ఈ కేసును శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. నిందితులు బయటిపూడి గ్రామానికి చెందిన జాజిమొగ్గల సత్తిబాబు ,(39), గోకడ చెల్లుబాబు,(28), లు గా పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.హరి నారాయణ ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, నిందితులపై నేరం రుజువు కావడంతో శిక్ష ఖరారు చేశారు. నిందితులకు ఎన్ డి పి ఎస్ చట్టం కింద నిందితులకు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష తో పాటు ఒక్కొక్కరికి రూ. 1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో 2 ఏళ్ల సాధారణ శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ నేరస్థులకు శిక్ష పడేలా సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణను, కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసిన నాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై ఏ. కోటేశ్వరరావును, కోర్టు విధుల్లో కీలకంగా వ్యవహరించిన చీడికాడ పోలీస్ సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సెల్ అధికారులను అభినందించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, ఈ తీర్పు అక్రమార్కులకు ఒక హెచ్చరిక" అని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విజయవంతమైన దశాబ్ద కాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న యూపీఐ

**(సి.హెచ్.ప్రతాప్)**




**భారతదేశ సాంకేతిక విప్లవంలో ఒక నూతన శకానికి నాంది పలికిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్, 2026 మే నాటికి తన విజయవంతమైన దశాబ్ద కాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. 2016లో ఒక చిన్న ప్రయోగంగా ప్రారంభమైన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మరియు అతిపెద్ద రియల్ టైమ్ పేమెంట్ ప్లాట్‌ఫామ్‌గా అవతరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. ఒకప్పుడు నగదు లావాదేవీలకే ప్రాధాన్యతనిచ్చిన దేశం, నేడు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచింది. ఈ పదేళ్ల ప్రయాణం కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాదు, సామాన్య పౌరుడి ఆర్థిక స్వేచ్ఛకు మరియు దేశాభివృద్ధికి నిదర్శనం.**

భారతదేశం అభివృద్ధి చేసిన ఈ అద్భుత సాంకేతికత ఇప్పుడు ఖండంతరాలు దాటి గ్లోబల్ ఫిన్‌టెక్ లీడర్‌గా మన దేశాన్ని నిలబెట్టింది. సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్ వంటి దేశాల నుండి నేపాల్, శ్రీలంక వరకు యూపీఐ తన సేవలను విస్తరించింది. దీనివల్ల భారతీయ పర్యాటకులు విదేశాలలో కరెన్సీ మార్పిడి ఇబ్బందులు లేకుండా, తమ మొబైల్ ఫోన్ల ద్వారా నేరుగా రూపాయల్లో చెల్లింపులు చేస్తున్నారు. అంతర్జాతీయ నగదు బదిలీల వ్యవస్థలతో యూపీఐ అనుసంధానం కావడం వల్ల, విదేశాల నుండి భారత్‌కు వచ్చే నిధులు మరింత వేగంగా మరియు తక్కువ ఖర్చుతో




అందుతున్నాయి. ఇది అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ యొక్క డిజిటల్ సార్వభౌమాధికారాన్ని చాటిచెబుతోంది.

గణాంకాల పరంగా చూస్తే యూపీఐ సాధించిన వృద్ధి అసాధారణమైనది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 24,162 కోట్ల లావాదేవీలు జరగడం చూస్తుంటే, ప్రజల జీవనశైలిలో ఇది ఎంతలా భాగమైందో అర్థమవుతుంది. ప్రతిరోజూ సగటున 66 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయంటే అది ఈ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకానికి చిహ్నం. సంవత్సరానికి సుమారు 314 లక్షల కోట్ల రూపాయల విలువైన చెల్లింపులు జరుగుతున్న ఈ వ్యవస్థ, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. ముఖ్యంగా 500 రూపాయల కంటే తక్కువ విలువ గల చిన్న లావాదేవీలే 86% ఉండటం గమనార్హం. ఇది వీధి వ్యాపారుల నుండి పెద్ద షోరూమ్‌ల వరకు అందరినీ డిజిటల్ విప్లవంలో భాగస్వాములను చేసింది.

యూపీఐ విజయం ప్రపంచ దేశాలను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు సైతం అమెరికాలో ఇలాంటి వ్యవస్థను ప్రవేశపెట్టాలని సిఫార్సు చేయడం మన సాంకేతికతకు దక్కిన గొప్ప గుర్తింపు. భారతదేశం తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఒక ఓపెన్ సోర్స్ సాంకేతికతగా ఇతర దేశాలకు అందించడం ద్వారా ఒక ప్రపంచ పౌరుడిగా తన బాధ్యతను నెరవేరుస్తోంది. దీనివల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు తక్కువ ఖర్చుతో తమ సొంత డిజిటల్ వ్యవస్థలను నిర్మించుకునే అవకాశం లభిస్తోంది. ఆర్థిక సమ్మిళిత సాధనలో యూపీఐ ఒక ప్రపంచ నమూనాగా నిలిచింది.

యూపీఐ కేవలం లావాదేవీలకే పరిమితం కాకుండా, దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే సామాన్య ప్రజలకు కూడా ఆధునిక బ్యాంకింగ్ సేవలను చేరువ చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. భద్రత మరియు పారదర్శకతలో అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పడం వల్ల, విదేశీ పెట్టుబడిదారులు సైతం భారతీయ ఫిన్‌టెక్ రంగంపై మక్కువ చూపుతున్నారు. ఈ డిజిటల్ శక్తి దేశ ఆర్థిక మూలాలను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన మార్గాన్ని చూపిస్తోంది.

భవిష్యత్తుపై యూపీఐ మరింత ఆశావహంగా అడుగులు వేస్తోంది. క్రెడిట్ లైన్ ఆన్ యూపీఐ, వాయిస్ ఆధారిత 'హలో! యూపీఐ' మరియు ఇంటర్నెట్ లేని ప్రాంతాల్లో కూడా పనిచేసే 'యూపీఐ లైట్' వంటి ఆవిష్కరణలు వినియోగదారులకు సరికొత్త అనుభూతిని ఇస్తున్నాయి. ప్రపంచ డిజిటల్ చెల్లింపుల రంగంలో భారత్ నాయకత్వ పాత్రను పోషిస్తూ, ఆర్థిక రంగంలో నవశకానికి బాటలు వేస్తోంది. ఈ అద్భుతమైన ప్రస్థానం ఇలాగే కొనసాగుతూ, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెడుతుందని ఆశిస్తున్నాను.

"దేశాభివృద్ధిలో డిజిటల్ విప్లవం ఒక గొప్ప మలుపు, యూపీఐ సాధించిన ఈ విజయం ప్రతి భారతీయుడి ప్రతిభకు మరియు కష్టానికి దక్కిన గౌరవం."

## దేశంలోనే తొలిసారిగా నీటి భద్రతకు యాక్షన్ ప్లాన్

### ఆంధ్రప్రదేశ్ సరికొత్త దిశ

**(సి.హెచ్.ప్రతాప్)**



దేశవ్యాప్తంగా నీటి వనరుల పరిరక్షణ అత్యవసరంగా మారుతున్న సమయంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నీటి భద్రత ప్రణాళిక ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. వర్షాభావం, భూగర్భ జలాల తగ్గుదల, నిర్లక్ష్య వినియోగం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్రణాళిక దేశంలోనే మొదటిసారిగా సమగ్ర దృక్పథంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నీటి వినియోగంపై కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలను అమలు చేయాలని నిర్ణయించింది. ముఖ్యంగా పోలవరం వంటి ప్రధాన జల ప్రాజెక్టుల నీటి వినియోగంపై స్పష్టమైన విధానాలను రూపొందిస్తూ, నీటి వృథాను తగ్గించడంపై దృష్టి పెట్టింది. జలాల పంపిణీలో పారదర్శకతను పెంచేందుకు ఆధునిక పర్యవేక్షణ విధానాలను ప్రవేశపెడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, చింతలపూడి మెగా ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేయాలని యోచిస్తోంది. దీనివల్ల నీటి నిల్వలు పెరగడమే కాకుండా, అవసరానికి అనుగుణంగా ప్రాంతాల మధ్య సమర్థవంతమైన పంపిణీ సాధ్యమవుతుంది. అలాగే, జల జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయి.

రాష్ట్రంలోని జిల్లాల వారీగా నీటి వినియోగంపై సమగ్ర అధ్యయనం చేసి, ఎక్కడ ఎంత అవసరం ఉందో అంచనా వేయడం ఈ ప్రణాళికలో ముఖ్య భాగం. ఈ ప్రక్రియ ద్వారా అవసరానికి మించి వినియోగాన్ని నిరోధించడమే కాకుండా, భవిష్యత్ అవసరాలకు సరిపడా నిల్వలు ఉంచేలా ప్రణాళిక సిద్ధమవుతోంది. గ్రామ స్థాయిలో నీటి కమిటీలను ఏర్పాటు చేసి, స్థానికంగా పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించడం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతున్నారు. వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని తగ్గించేందుకు సూక్ష్మ నీటిపారుదల విధానాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. బిందు సేద్యం, తుంపర సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధ్యమవుతుందని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించబడుతున్నాయి. భూగర్భ జల మట్టం పెంచడానికి ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. వర్షపు నీటి సంరక్షణ కూడా ఈ ప్రణాళికలో కీలక అంశంగా నిలుస్తోంది. చెరువులు, కుంటలు, కాలువలను పునరుద్ధరించి వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పునరుత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణాల్లో వర్షపు నీటి నిల్వ విధానాలను తప్పనిసరి చేయాలనే దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నీటి వనరుల వినియోగంపై పర్యవేక్షణ కోసం సాంకేతిక ఆధారిత వ్యవస్థలను ప్రవేశపెడుతున్నారు. లీకేజీలు, అనధికార వినియోగాన్ని గుర్తించి వెంటనే చర్యలు తీసుకునే విధంగా నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నారు. ప్రతి గొట్టపు మార్గం విభాగంలో అంతర్గత పర్యవేక్షణ పద్ధతులను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. పరిశ్రమల నుండి వెలువడే కలుషిత నీరు నదులలో కలవకుండా శుద్ధి కేంద్రాల ఏర్పాటును తప్పనిసరి చేశారు. ఈ ప్రణాళిక ద్వారా నీటిని కేవలం వినియోగ వనరుగా కాకుండా సంరక్షించాల్సిన జీవనాధారంగా భావించే దృక్పథం పెంపొందుతోంది. ప్రజలలో అవగాహన పెంచుతూ, బాధ్యతాయుత వినియోగానికి ప్రోత్సాహం కల్పించడం ఈ ప్రణాళిక విజయానికి కీలకం. కాలువల ఆధునీకరణ ద్వారా నీటి నష్టాన్ని అరికట్టడం, తూములను మరమ్మతు చేయడం వంటి పనులు ప్రాధాన్యత క్రమంలో జరుగుతున్నాయి. సాగునీటి పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవడానికి ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జలవివాదాల పరిష్కారానికి ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతూనే, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవడంపై దృష్టి సారించారు. పాఠశాల విద్యార్థులకు నీటి పొదుపుపై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా రేపటి తరాన్ని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆంధ్రప్రదేశ్ తీసుకున్న ఈ ముందడుగు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే నీటి భద్రత ఒక్కటే మార్గమని ఈ ప్రణాళిక చాటి చెబుతోంది.



## మంత్రి కందుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిడదవోలు, జయజయహే ప్రతినిధి:**

నిడదవోలు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముందుకు వచ్చారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు, పత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 54 మంది లబ్ధిదారులకు రూ. 26,40,993 విలువైన సహాయాన్ని మంత్రి అందజేశారు. ఇందులో 52 మందికి రూ. 23,17,390 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయగా, మరో ఇద్దరికి రూ. 3,23,603 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను అందజేశారు. వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాల కోసం ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలబడటమే తమ ప్రధాన బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనం కలిగించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ, ఇతర ప్రత్యేక ఆర్థిక సాయాల ద్వారా మొత్తం 835 మందికి పైగా లబ్ధిదారులకు రూ. 5,93,06,431 కంటే అధిక మొత్తాన్ని అందజేసినట్లు మంత్రి వివరించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సహాయం నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

# చర్లపల్లి ట్రైన్‌కి జెండా ఊపి ప్రారంభించిన
# రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్





**అనకాపల్లి మే 4 జయ జయహే**

అనకాపల్లి జిల్లా అభివృద్ధి పథంలో మరో కీలకమైన మైలురాయిని చేరుకుందని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పేర్కొన్నారు స్థానిక అనకాపల్లి రైల్వే స్టేషన్ లో అనకాపల్లి చర్లపల్లి కొత్త రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ట్రైన్ లోకి సీఎం రమేష్ స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రయాణికులతో ట్రైన్లో సదుపాయాల గురించి ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ మూడు కొత్త రైల్వే శ్రీకారం చుట్టారని మూడు దిశల్లో అనుసంధానం చేశామని, అనకాపల్లి తిరుపతి రైలు మే 8 ప్రారంభం అవుతుందని అలాగే అనకాపల్లి సోలాపూర్ రైలు ఇదే నెలలో ప్రారంభంకి సిద్ధం చేస్తున్నామని దేశవ్యాప్తంగా అనకాపల్లి చర్చనీయాంసంగా అభివృద్ధి లాజిస్టిక్ సంక్షేమ పథకాలు దూకుడులో ముందు ఉందని, 18 కోట్లతో అనకాపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వేగవంతం అవుతున్నాయని అనకాపల్లి రైల్వే స్టేషన్ వందే భారత్ ఎక్స్ప్రెస్ స్టాపింగ్ కృషి చేస్తున్నామని,అభివృద్ధిలో అనకాపల్లి మైలురాయిని చేరుకుందని ఆయన పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న పనులు బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని జిల్లాలో పెండింగ్లో ఉన్న రైల్వే శాఖ సంబంధించిన పనులు ఏవి పెండింగ్లో లేకుండా అన్ని కంప్లీట్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు



# మాడుగులలో బిజెపి విజయోత్సవ వేడుకలు


**మాడుగుల మేలు 4 జయ జయహే**

దేశంలో ఐదు రాష్ట్రాలకు జరిగిన సర్వ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం మాడుగులలో బిజెపి విజయోత్సవాలు నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు చారి తర్వాత చారిత్రాత్మకమైనవని ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో ఎవరు ఊహించిన విధంగా 200 సీట్లు దైవజ చేసుకోవడం విశేషం అన్నారు. అలాగే పాండిచ్చేరి అస్సాం రాష్ట్రాల్లో కూడా జన్మించిన సాధించి ప్రభుత్వ ఏర్పాటు దిశగా ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కి హోంమంత్రికి, పార్టీ అధ్యక్షునికి వారు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అపార్టీ నాయకులు మండల సంతోష్ సుబ్బలక్ష్మి, మండల సతీష్, కే వెంకటేశ్వర్లు, న్యాయవాది ఎస్ ప్రసాదు,పుట్టా నానాజీ, ఉండు రాజు, పుట్టా నాగేంద్ర, కోసూరి అప్పారావు, ఎస్ వెంకటరాజు, వరహాల నాయుడు, కోన రామకృష్ణ జి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

# సాగు తాగునీటి చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు

**ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు**

**చోడవరం, మే 4 జయ జయహే**



చోడవరం మండలంలోని సాగు త్రాగునీటి చెరువుల అభివృద్ధికి రాష్ట్ర జలవనరుల శాఖ (సిఎడిఎ)నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. వాటిలో శ్రీరామపట్నం ఛానల్ అభివృద్ధికి రూ.5 లక్షలు, గోవాడ ఛానల్ ఎడమ రక్షణ గట్టు నిర్మాణానికి రూ. 7లక్షలు, గౌరీపట్నం ఛానల్ తంపర కాలువ మరమ్మత్తులకు రూ.4.90 లక్షలు, భోగాపురం దరి తగరంపూడి ఎడమ కాలువ నిర్మాణానికి రూ. 13.90 లక్షలు, నరసాపురం ఏనుగు బిల్లి చెరువు అభివృద్ధికి రూ.6 లక్షలు, చోడవరం శివారు అన్నవరం దగ్గర రైవాడ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి రూ. 9.90 లక్షలు, రైవాడ ప్రాజెక్టు జుత్తాడ చానల్ మరమ్మత్తులకు రూ.5 లక్షలు, జి. జగన్నాధపురం పైడంపేట ఛానల్ నిర్మాణానికి రూ. 4 లక్షలు, అంకుపాలెం పాత చెరువు అభివృద్ధికి ఏడు లక్షల రూ. 7 లక్షలు మంజూరైనట్లు తెలియజేశారు. త్వరలో పనులను ప్రారంభించనున్న ట్లు తెలియజేశారు. రైతాంగం, ప్రజల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.




## ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో
# విద్యార్థినికి సన్మానం

**కొయ్యూరు (జయ జయహే )న్యూస్ మే 05**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం పెదమాకవరంలోని ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాల (బాలికలు), లో ఈ కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని కొర్రా శైలు 491/600 పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు కలిసి విద్యార్థినికి శాలువాతో సత్కరించి,3000 క్యాష్ ప్రైజ్ ను ఇచ్చి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడం, ఉన్నత విద్యకు స్ఫూర్తినివ్వడం ఈ కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినుల ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసం పెంచుతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బీసీ డెడికేట్ కమిషన్ దృష్టికి
# సంచార జాతుల సమస్యలు

**- స్థానిక ఎన్నికల్లో 5 శాతం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి**

**- సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న**

**రాజమహేంద్రవరం, మే 4, జయ జయహే :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంచార జాతులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న డిమాండ్ చేశారు. సోమవారం రాజమహేంద్రవరం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెంద్ర వీరన్న మాట్లాడుతూ1952 నుండి 2009 వరకు సంచార జాతుల రాజకీయ ప్రస్థానాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. గత దశాబ్ద కాలంలో ఈ వర్గాల నుండి రాజకీయ ప్రాతినిధ్యం నామమాత్రంగానే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సమర్పించిన గణాంకాల ప్రకారం ఇప్పటివరకు సర్పంచ్‌లుగా 7 గురు, జడ్పిటిసి గా ఒక్కరు,ఎంపీటీసీలుగా 8 మంది,కార్పొరేటర్లు 5 గురు, వార్డు మెంబర్లు గా 135 మంది మాత్రమే ఎన్నికయ్యారన్నారు. అత్యంత వెనుకబడిన కులాలుగా ఉన్న ఆయా కులాల ఆర్థిక పురోభివృద్ధికి రిజర్వేషన్లే మార్గమని ఆయన పేర్కొన్నారు. బీసీ జాబితాలో అత్యంత వెనుకబడిన సంచార జాతులకు రాజకీయంగా 5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన కమిషన్ సభ్యులకు వివరించారు. రాజకీయ అధికారం ద్వారానే ఈ జాతుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. 'మోస్ట్ బ్యాక్ వర్డ్ క్యాస్ట్' గా పిలవబడుతున్న సంచార జాతుల సమస్యలను, గణాంకాలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని కమిషన్ హామీ ఇచ్చినట్లు వీరన్న తెలిపారు. సంచార జాతులకు న్యాయం చేసే విధంగా తమ వంతు కృషి చేస్తామని కమిషన్ చైర్మన్ మిశ్రా వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో సభా కార్యదర్శి చంద్రశేఖర్ రాజు, జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం ప్రతినిధులు, సంచార జాతుల సంఘం నేతలు పాల్గొన్నారు.





## సత్పురుషుల సాంగత్యమే
# జీవితానికి సార్థకత

**శ్రీనివాస రామానుజ దాసు**

**కర్నూలు (జయ జయహే)**

మహనీయులను ఆశ్రయిస్తే మనసు శుద్ధిపడి, పవిత్రులవుతారని అందుకే అనాది నుండి గురుశిష్య పరంపర కొనసాగుతూ మానవుడు తన్నుతాను ఉద్ధరించుకోవడం జరుగుతుందని గుంటూరు జిల్లా, నంబూరు ఆశ్రమం పౌరాణికులు, మధుర వాచస్పతి శ్రీనివాస రామానుజదాసు అన్నారు. కర్నూలు నగరంలోని శ్రీ భరతమాత ఆలయంనందు జరుగుతున్న సుందరకాండ ప్రవచన సప్తాహంలో భాగంగా నాలుగవరోజు ప్రవచనం కొనసాగించారు. ముందుగా ప్రవచనకర్తకు శేషవస్త్రంతోపాటు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విష్ణుసహస్రనామ సాంస్కృతిక సమాఖ్య ఉపాధ్యక్షులు మల్లెల పెద్ద పుల్లారెడ్డి, భరతమాత సేవా సమితి సహకార్యదర్శి కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శివశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, లావణ్య, శకుంతల, పద్మావతి, కాత్యాయనీ, శ్రీలక్ష్మి, వసుంధరమ్మ, ప్రమీల, రత్నమ్మ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలు ఆయా
# పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**మాడుగుల మే 4 జయ జయహే**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల మాడుగుల చీడికాడ మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయా పోస్టులకు అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ ఎర్రయ్యమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు 21 సంవత్సరం నుంచి 35 ఏళ్ల లోపు వయసు గలవారు వివాహితులైన స్థానికులై ఉండాలన్నారు. కనీసం 10వ తరగతి పాస్ అయి టీచర్ ట్రైనింగ్ కోర్సు చేసేవారికి ప్రాధాన్యం ఇవ్వబడునున్నారు. అలాగే వితంతువులకు, అర్హత గల వికలాంగులకు, చిన్నపిల్లలు కలిగి అనాథ కేంద్రాల్లో ఉన్న వితంతువులకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడునున్నారు. ఎస్సీ ఎస్టీ కేటాయించిన పోస్టుల్లో అర్హులైన అభ్యర్థులు లేని ఎడల 18 ఏళ్లు దాటిన అభ్యర్థులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇక ఏ ఏ కేంద్రాలుకి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలో పరిశీలిస్తే మాడుగుల మండలం ఏం కేవలం అంగన్వాడి కార్యకర్త పోస్టు బీసీఏకు కేటాయించగా అదే గ్రామంలో అంగన్వాడీ అయ్యే పోస్టు ఓసి కి కేటాయించారు. అలాగే వీరవిల్లి వన్ కేంద్రంలో ఆయా పోస్టు ఓసి ఈడబ్ల్యూఎస్ కి, వీరవెల్లి టు కేంద్రంలో ఆయా పోస్టు బీసీ డికి, ఏం గదబూరులో ఆయా పోస్ట్ ఓసి కి కేటాయించారు. అలాగే శంకర్ పంచాయతీ కృష్ణంపురంలో ఆయా పోస్టు కూడా ఓసికి కేటాయించారు. పోతనపూడి అగ్రహారంలో ఆయా పోస్టు బీసీ బి కి కేటాయించారు. జి అగ్రహారం కాలనీలో ఆయో పోస్టు ఎస్సీ కు, వాడపాడులో ఆయో పోస్టు ఓసి ఈడబ్ల్యూఎస్ కు, పొంగలిపాక పంచాయతీ పి శివరాంపురంలో అయా పోస్ట్ బీసీడీకు, మాడుగుల గణేష్ కాలనీలో ఏ పోస్ట్ ఓసి కు, అవురువాడ పంచాయతీ తిరువాడలో ఆయా పోస్టు ఎస్సీ కు



కేటాయించారు. అలాగే బి జలంపల్లి ఆయా పోస్ట్ ఓసి కు, వేలంపాడు ఆయా పోస్ట్ బీసీ డీకు, మాడుగుల హైస్కూల్ కాలనీ కేంద్రం ఆయా పోస్ట్ బీసీ ఇ కు కేటాయించిగా, ఎల్ కృష్ణాపురం కొత్తవలస, సీత బందల, కొండవీటి కేంద్రాల ఆయ పోస్టులు ఎస్టీలకు కేటాయించారు. ఇక చీడికాడ మండలంలో గల వీరభద్ర పేట అంగన్వాడి కార్యకర్త పోస్టు ఎస్సీకి, తంగడపల్లి అంగన్వాడి కార్యకర్త పోస్టు ఓసి కి, కోణం అంగన్వాడి ఆయా పోస్టు ఎస్టీలకు కేటాయించారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తో ఈనెల ఐదు నుంచి 15వ తేదీలోగా ఐసిడిఎస్ కార్యాలయం కానీ పోస్ట్ ద్వారా గాని అందజేయాలని సిడిపిఓ సూచించారు. మరిన్ని వివరాలకు సిడిపిఓ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు

For a pure tomorrow.. జయ జయహే

## కాలుష్య నిర్వహణపై పోర్ట్ అధికారులతో

# సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ చర్చ





**విశాఖపట్నం, మే 4, జయ జయహే :**

విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరాంజి కొరాటితో చర్చలు జరిపారు. వేసవి కాలంలో పర్యావరణ నిర్వహణపై సమగ్ర భాగస్వామ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేసవి కాలంలో పోర్టు పరిధిలో కాలుష్య నియంత్రణ, దుమ్ము నియంత్రణ చర్యలను సమర్ధవంతంగా అమలు చేయడంపై దృష్టి సారించారు. మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగం దుమ్ము కాలుష్యాన్ని తగ్గించేందుకు చేపడుతున్న చర్యలపై సమగ్ర వివరాలను సమావేశంలో చర్చించారు. 4 ఇండస్ట్రియల్ స్వీపింగ్ మెషీన్లు (సెల్ఫ్ ప్రొపెల్డ్ మరియు ట్రక్ మౌంటెడ్ యూనిట్లు) ప్రధాన కార్గో రహదారులు, డాక్ ప్రాంతాలు మరియు ముఖ్య కూడళ్లలో పనిచేస్తున్నాయని, అదనంగా, సుమారు 20 కి.మీ డాక్ ప్రాంతంలో 50 మీటర్ల పరిధి కలిగిన 6 ఫాగ్ మెషీన్లు/క్యానన్లు గాలిలో తేలే దుమ్మును తగ్గించేందుకు ఉపయోగిస్తున్నామని పోర్ట్ అధికారులు తెలిపారు. బల్క్ కార్గో నుంచి ఉత్పన్నమయ్యే దుమ్మును నియంత్రించేందుకు, ఈస్ట్ యార్డ్ వంటి ప్రధాన నిల్వ ప్రదేశాల్లో 186 మెకానికల్ డస్ట్ సప్రెషన్ సిస్టమ్ స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయబడ్డాయని, ఇవి సుమారు 40 వేల చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని కవర్ చేస్తున్నాయన్నారు. అదనంగా, 10 ట్యాంకర్ ట్రక్కుల ద్వారా రోజుకు సుమారు 180 ట్రిప్పులతో నిరంతర నీటి చల్లడం జరుగుతోందని, నీటి కాలుష్య నియంత్రణలో భాగంగా, యెరిగెడ్డ, గంగులగెడ్డ ప్రవాహ మార్గాలలో 3 ఫ్లోటింగ్ ట్రాష్ బ్యారియర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. హార్బర్‌లోకి ప్రవేశించే తేలియాడే వ్యర్థాలను సేకరిస్తున్నామని, అలాగే సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని 10 ఎం ఎల్ డి నుండి 15 ఎం ఎల్ డి కు పెంచి, వ్యర్థజలాలను శుద్ధి చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకువస్తున్నామన్నారు. పర్యావరణానికి అనుకూలమైన చర్యలలో భాగంగా, 10 మెగావాట్ ప్లస్ 770 కిలోవాట్ సౌర విద్యుత్ ప్రాజెక్టులు అమలు చేయబడి, గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను 8.27 మెట్రిక్ టన్నుల సీఓ 2 వరకు తగ్గించడంలో సహాయపడ్డాయి. కోల్ మరియు ఐరన్ ఓర్ నిర్వహణలో యాంత్రీకరణను పీపీపీ విధానంలో చేపట్టడం ద్వారా దుమ్ము ఉద్గారాలను తగ్గిస్తున్నారు. అదనపు మౌలిక సదుపాయ చర్యలలో కోల్ నిల్వలపై మరియు ట్రక్కులపై తార్పాలిన్ కవర్లు, నీటి స్ప్రే సదుపాయంతో కూడిన మూసివేసిన కన్వేయర్ వ్యవస్థలు, పిఎల్సి ఆధారిత ఆటోమేటెడ్ ఎండీఎస్ఎస్ వ్యవస్థలు ఉన్నాయి. నగర సరిహద్దుల్లో 4 కి.మీ పొడవైన ఎత్తైన డస్ట్ బ్యారియర్ గోడలు నిర్మించబడినాయి. దుమ్ము వ్యాప్తి నివారణ కోసం అధిక సామర్థ్యం కలిగిన కవర్డ్ స్టోరేజ్ షెడ్లు కూడా ఏర్పాటు చేసియున్నారు. పచ్చదనం పెంపు కార్యక్రమంలో భాగంగా 6.65 లక్షల మొక్కలను నాటి గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేశారు. జిల్లా వ్యాప్తంగా 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతోంది. పర్యావరణ పర్యవేక్షణ కోసం నిరంతర గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మరిన్ని కేంద్రాలు నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు.

# హజ్‌కు బయలుదేరిన185 మంది ఏపీ యాత్రికులు

### వీడ్కోలు పలికిన మైనారిటీ మంత్రి ఫరూక్, మరియు ఎంఏ షరీఫ్

### ప్రభుత్వానికి హాజీల కృతజ్ఞతలు



**అమరావతి, (జయ జయహే )**

హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం శంషాబాద్ విమానాశ్రయం నుండి 185 మంది ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన యాత్రికులు హజ్ యాత్రకు సోమవారం బయలుదేరి వెళ్లారు. విడిది కేంద్రం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరిన హాజీల తరలింపు వాహనాలను మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు యమ్ఏ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు మొదటి విమానం, ఆ తర్వాత రెండు విమానాల్లో మొత్తం 185 మంది యాత్రికులు హజ్ కు బయలుదేరి వెళ్లినట్లు మైనారిటీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేసిన వసతి విడిది కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో భారీగా ఏర్పాట్లు జరిగాయి. ఏపీ నుంచి 1202మంది యాత్రికులు హజ్ కు వెళ్లేందుకు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం ఎంపిక చేసుకోవడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వీరందరూ ఈనెల 21వ తేదీ వరకు దశలు వారిగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర హజ్ యాత్రికులకు ఇతర రాష్ట్రాలలోని ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా విడిది వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విడిది, భోజన, ప్రార్థన వసతులతో పాటు వైద్య శిబిరాలు, కరెన్సీ మార్పిడి, వీసా పత్రాల పరిశీలన, బోర్డింగ్ పాసుల జారీ తదితర అంశాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి విశదీకరించే ఏర్పాట్లు, సహాయ సహకారాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. గత నెల 18,19 వ తేదీలలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం గన్నవరం విమానాశ్రయం నుంచి పవిత్ర హజ్ యాత్రకు 333 మంది యాత్రికులు వెళ్లిన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఏంబార్కేషన్ కేంద్రం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి విడిది సౌకర్యాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా, ఘనంగా జరిగాయని హజ్ యాత్రకు వెళ్తున్న హాజీలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు గిరిజన గ్రామాల్లో అగాపి లవ్ అండ్ కేర్

# సేవా సంస్థ ఆధ్వర్యంలో చేతిపంపుల ఏర్పాటు



**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ మే 05**



తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న కొయ్యూరు మండలంలోని మూడు గ్రామాల్లో అగాపి లవ్ అండ్ కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేతిపంపులు ఏర్పాటు చేసింది. కునుకూరు, కాకరపాడు మరియు రత్నంపేట గ్రామాల్లో ప్రజలు నీటి కొరకు పడుతున్న ఇబ్బందులను సంస్థ గుర్తించింది. ఆ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు మూడు గ్రామాల్లో చేతిపంపులు నిర్మించి ప్రజలకు అం ుబాటులోకి తెచ్చింది. ఈ చేతిపంపులను సంస్థ డైరెక్టర్లు అరవింద్ మరియు హెప్సిబా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సంస్థ సూపర్వైజర్లు పాల్గొన్నారు. తమ దీర్ఘకాలిక నీటి సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. చేతిపంపుల ఏర్పాటుతో తాగునీటి కొరత తీరిందని సంతోషం వ్యక్తం చేశారు.




## మే 5 నుంచి 5వ ఏపీ కప్ తైక్వాండో

# ఛాంపియన్‌షిప్

**విజయనగరం, మే 4: (జయ జయహే )**

రాష్ట్ర స్థాయి క్రీడా సంబరానికి విజయనగరం వేదిక కానుంది. 5వ ఏపీ కప్ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు స్థానిక రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల నుండి 800 మందికి పైగా ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమం మే 5వ తేదీ సోమవారం సాయంత్రం 4:30 గంటలకు ఘనంగా జరగనుంది. జిల్లా ప్రజాప్రతినిధులు , క్రీడా అధికారులు, , క్రీడా ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు, కార్యదర్శి సిహెచ్. వేణుగోపాలరావు తెలిపారు. క్రీడాభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాలని వారు కోరారు.



## బీజేపీ విజయంతో

# కంబాల శిబిరంలో సంబరాలు

**గోకవరం జయ జయహే ప్రతినిధి**

గోకవరం సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచి లే అవుట్ లో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి, నాయకులు, కార్యకర్తలతో కంబాల శ్రీనివాసరావు ఫలితాలను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో తాను చేసిన సేవలకు అధిష్టానం గుర్తించి, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 నియమించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తాను బీఎల్ఏ-1 గా 248 మందిని వర్క్ షాపు నిర్వహించి, బీఎల్ఏ-2 గా నియమించడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. పశ్చిమ బెంగాల్లో బీజేపీది చారిత్రాత్మక విజయం అన్నారు. ఈరోజు దేశం ఇంత సురక్షితంగా ఉందంటే నరేంద్ర మోడీయే కారణమన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కూడా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందన్నారు. అనంతరం మూడు రాష్ట్రాల పార్టీ విజయం సాధించడంతో కంబాల శ్రీనివాసరావు కేక్ కటింగ్ నిర్వహించి, నాయకులు, కార్యకర్తలలు, ప్రజలు, అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. టపాసులు కాల్చి, డాన్సులు వేస్తూ, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీఎండీ లే అవుట్ నుంచి తీన్మార్ టప్పులతో దేవిచౌక్ మీదగా గోకవరం గ్రామశివారు వరకు ర్యాలీ నిర్మించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులకు

# దరఖాస్తులు చేసుకోవాలి

**బుచ్చయ్య పేట జయ జయహే**

రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగనవాడి కార్యకర్త ఆయా పోస్టులకు ఈనెల 5వ తేదీ నుండి 15వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ పిఓ. పి మంగతాయారు తెలిపారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో రోలుగుంట రావికమతం చోడవరం బుచ్చయ్యపేట మండలాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను కేటగిరి పద్ధతులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు రావికమతం మండలం లో తాటిపర్తి అంగన్వాడీ కార్యకర్త (ఎస్టి) కొమిర ఆయా( ఎ.స్టి) ములకలపల్లి ఆయా (ఎస్టి) తాటిపర్తి ఆయా (ఎస్టి) తట్ట బంధ ఆయా(ఓ సి) గొల్లలపాలెం ఆయా(మర్రివలస ఓసి) ఎర్రబంద ఆయా(ఓసి )బూరుగుపాలెం ఆయా( ఓసి) కసిరెడ్డి పాలెం ఆయా ( ఓసి విహెచ్) మత్సవానిపాలెం ( బిసి బి) అట్లం పాలెం ఆయా( ఓసి) గ్రామాల్లో ఆయా పోస్టు రోలుగుంట మండలంలో జే నాయుడుపాలెం ఆయా( బీసీ బి) నిండుగొండ( బీసీఏ) చోడవరం మండలం గౌరీపట్నం 3 అంగన్వాడి కార్యకర్త( ఎస్సి2)అంకుపాలెం2 ఆయా ( బి సి డి )మై చర్లపాలెం ఆయా(బిసి ఈ) పి ఎస్ పేట ఆయా( బిసి బి) నర్సాపురం ఆయా (ఈడబ్ల్యూఎస్) గాంధీ గ్రామంఆయా( ఎస్సి 3) దామనపల్లి ఆయా( బిసిబి) గ్రామాల్లో ఆయా పోస్టులు బుచ్చయ్య పేట మండలంలో పొట్టి దొరపాలెం లో ఆయా( ఓసి )మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడినని తెలిపారు పైన తెలపబడిన పోస్టులకు స్థానిక మహిళల 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలనితెలిపారు దరఖాస్తు చేసుకున్న మహిళలు ఐసిడిఎస్ రావికమతం ఆఫీస్ పని వేళ్లలో నేరుగా దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఇంటర్వ్యూ కొరకు అర్హత పొందిన అభ్యర్థులకు ఐసిడిఎస్ కార్యాలయం నుండి ముందు గా కాల్ లెటర్లను. అందజేస్తారని తెలిపారు

# తెలుగు సినీ పరిశ్రమకు బాటసారి దాసరి

## అత్యధిక చిత్రాలతో గిన్నిస్ బుక్ ఎక్కినా దాసరి .. భట్టిప్రోలు

**భీమవరం : (జయ జయహే )**

నటుడిగా, రచయితగా, నిర్మాతగా, రాజకీయ నేతగా విశేష పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఆయన తెలుగు చిత్ర పరిశ్రమ వర్గానికి అత్యంత ప్రీతిపాత్రులని అఖిల భారత శోభన్ బాబు సేవాసమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు పూడి శ్రీనివాస్ అన్నారు. తెలుగు సినీ దిగ్గజం దాసరి జయంతి సందర్భంగా ఆయనతో కలిసిన మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అత్యధిక చిత్రాల్ని తెరకెక్కించి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించిన సినీ దిగ్గజం, ప్రముఖ దర్శకుడు, నిర్మాత, కేంద్ర మాజీమంత్రి దాసరి నారాయణరావు అని మాజీ ఎమ్. ఏల్. సి ఎమ్. సుధాకర్ బాబు,కారుమూరి భాస్కరరావు అన్నారు. సినిమా నిర్మాణం తోపాటు, టెలివిజన్ రంగంలోనూ నిర్మాతగా, రచయితగా రాణించారన్నారు. 44 ఏళ్లపాటు చిత్ర పరిశ్రమలో కొనసాగి ఎంతో మందికి సినీ జీవితాన్ని ప్రసాదించడంతోపాటు పరిశ్రమకు పెద్దదిక్కుగా కొనసాగిన 'గురువు' అని, వాణిజ్య చిత్రానికి కొత్త అర్థాన్ని చెప్పిన సినీ దిగ్గజం దాసరి నారాయణరావు అని బి. బాలసుబ్రమణ్యం, టి. వీర ప్రసాద్, టి. సాయి కామరాజు అన్నారు. సినీ రంగంలో ఎంతో మందిని ప్రోత్సహించి వారి ఎదుగుదలకు కారణమైన ఆదర్శప్రాయుడని, తెలుగు చలనచిత్ర రంగం మూలస్తంభాన్ని కోల్పోయిందని, తెలుగు సినిమా ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దాసరి పరిశ్రమకు పెద్దదిక్కుగా నిలిచారన్నారు యు. విజయ్, ధార సత్యనారాయణ అన్నారు,తెలుగు ప్రజల గుండెల్లో దాసరి చిరస్మరణీయుడని,



తెలుగు సినీ పరిశ్రమ ఒక మహానుభావుడిని కోల్పోయిందని . ఎవరికి ఎలాంటి కష్టమొచ్చినా ఆదుకునేవారు దాసరి అని, అప్యాయంగా పలకరించి అండగా నిలబడేవారని, ఆయన లేని లోటు సినీ పరిశ్రమకు తీరనిదని ఎస్. ఎన్. రావు అన్నారు ఇటీవల తుమ్మపల్లి రామసత్యనారాయణ " దాసరి సేవా రత్న " అవార్డు ఇవ్వటం ఆనందం వుంది అని బొండా రాంబాబు అన్నారు. అనంతరం అభిమానులు నివాళిలర్పించారు.

# ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

## బ్రేక్‌డౌన్ అయినప్పుడు 14449కు పోన్ చేయండి

## వాహనదారులకు కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక

**జయ జయహే**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్పు, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 మీటర్ల దూరం నుంచే తెలిసేలా 'రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. క్షణీక్షణీపై వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.



## ఎన్నికల ఫలితాల ప్రభావం

# లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**జయ జయహే**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో పాటు ఎన్నికల ఫలితాలు కూడా ప్రభావం చూపించడంతో సెన్సెక్స్ 355.90 పాయింట్ల లాభంతో 77,269.40 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 77,910.75 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మరోవైపు నిఫ్టీ కూడా 121.75 పాయింట్ల లాభంతో 24,119.30 వద్ద స్థిరపడింది. నేడు హెచ్‌యూఎల్, మారుతీ సుజుకీ, బజాజ్ ÷నాన్స్ సంస్థల షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, ఇన్ఫోసిస్ నష్టాలను చవిచూశాయి. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.08 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 113 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 4545 డాలర్లుగా ఉంది. క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర ఇప్పటికీ 100 డాలర్లకు పైనే ఉండటం, ద్రవ్యోల్బణం భయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వారం సూచీలు ఒడిదుడుకులు ఎదుర్కొనే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం





## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సీట్లు కేటాయింపు

## దేవస్థాన పాలక మండళ్లలో సభ్యులుగా అవకాశం

## త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు

## విద్యతోనే కురుబలు శాసించే స్థాయికి... : మంత్రి సవిత

## కుప్పం కోడెళ్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**కుప్పం/చిత్తూరు (జయ జయహే)**

టీడీపీతోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు దేవస్థాన బోర్డు సభ్యులగానూ కురుబలకు అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం కేంద్రంలో జరుగుతున్న కోడెళ్ల రాయస్వామి ఉత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కోడెళ్ల రాయస్వామి ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. గతేడాది జరిగిన ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పాల్గోన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసి, ఆలయ అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయల కల్పించారన్నారు. కురుబల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రాధాన్యం...**

టీడీపీ ఆవిర్భావం నుంచి కురుబలకు రాజకీయ ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2014 సాధారణ ఎన్నికల్లోనూ కురుబలకు రెండు ఎంపీలు, ఒక ఎమ్మెల్యేగా సీట్లు ఇచ్చి గెలిపించుకున్నారన్నారు. కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అవకాశమిచ్చి ప్రోత్సాహిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కురుబల అధికంగా ఉన్నచోట్ల టీడీపీ తరఫున ఎన్నికల బరిలో దింపనున్నట్లు తెలిపారు. పలు దేవస్థాన బోర్డుల్లోనూ కురుబలకు సభ్యులుగా అవకాశమివ్వనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇలా అన్నింటా కురుబలకు టీడీపీ ప్రోత్సాహంతో రాజకీయ ప్రాధాన్యం లభిస్తోందన్నారు. గుడికట్ల పూజారులకు త్వరలోనే గౌరవ వేతనాలు అందించనున్నామన్నారు. గుడి కట్ల దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

**విద్యతోనే శాసించే స్థాయికి...**

విద్యతోనే అన్ని రంగాల్లోనూ ముందంజ వేయొచ్చునని, శాసించే స్థాయికి చేరుకోవొచ్చునని మంత్రి సవిత తెలిపారు. కురబలు తమ బిడ్డలకు ఉన్నత విద్య చదివించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థల్లో ఎన్నో సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. పేదలు, బీసీల విద్య కోసం అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యలో కురుబల రాణించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట ఎమ్మెల్సీ శ్రీకాంత్, కురబ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున. ఇతర కురుబ సామాజిక ప్రతినిధులు, వర్గీయులు అదిక సంఖ్యలో ఉన్నారు.



## తమిళనాడు ఎన్నికల ఫలితాలు

# టీడీపీకి గుణపాఠం

## నారా లోకేష్ పరిపాలనతో ప్రజలకు ఇబ్బందులు

## చంద్రబాబు వెంటనే దృష్టి సారించక పోతే పార్టీకి తీవ్ర నష్టం

## విజయ్ పార్టీకి తెలుగుశక్తి శుభాకాంక్షలు

## తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్

**విశాఖపట్నం: (జయ జయహే)**

తమిళనాడులో ఎన్నికల ఫలితాలు మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఒక గుణపాఠం కావాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. అన్న నందమూరి తారక రామారావు మాదిరిగానే తమిళనాడు లో సినీ నటుడు విజయ స్థాపించిన పార్టీ టీవీకే అద్భుతమైన ప్రజాదరణ పొందిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పరిపాలన సక్రమంగా లేదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని... ఇబ్బందులకు కారణం మంత్రి నారా లోకేష్ అని బి.వి.రామ్ విమర్శించారు. ఇదేం అంశమై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నారా లోకేష్ కార్పొరేట్ తరహా పరిపాలన కొనసాగించడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. ఈ పరిస్థితిలో పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. లేనిపక్షంలో తమిళనాడులో డీఎంకే పార్టీ ఏ విధంగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందో.. అదే పరిస్థితి తెలుగుదేశం పార్టీకి తప్పదని పేర్కొన్నారు. ప్రజలను భక్తులుగా కాకుండా దేవుళ్ళుగా చూసుకోవడం మొదలుపెట్టాలని.. అప్పుడే అన్న నందమూరి తారక రామారావు సుపరిపాలన ప్రజలకు చేరువ ఆవుతుందన్నారు.

# సమావేశాలకు ఎగ్గొడితే డి గ్రేడ్

## హంస జిల్లా అధ్యక్షులు చిన్నబాబు వార్నింగ్

**విశాఖపట్నం, మే 4 జయ జయహే**

హంస నిర్వహిస్తున్న కార్యవర్గ సమావేశాలకు రాకుండా పదవులు మాత్రమే కావాలనుకునే వారిని డి గ్రేడ్ చేస్తామని ఏపీ హంస విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు డి.చినబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ హంస అసోసియేషన్ ఎక్సక్యూటివ్ కమిటీ మీటింగ్, కో ఆప్షన్ సమావేశం నిర్వహించుటకు స్టేట్ ఏపీ హంస అసోసియేషన్ అధ్యక్షులు నుండి అనుమతి పొందిన తర్వాత సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఏపీ హంస అసోసియేషన్ బైలా ప్రకారం నిర్వహించామని, ఐతే ఏపీ హంస అసోసియేషన్లో స్తబ్ధత గా ఉండి, ఇతర యూనియన్లలో ఆక్టివ్ గా ఉండే వారితో కలిసి ప్రచారం చేయడం, సభ్యత్వం సేకరించడం, పదవులు కోసం ప్రయత్నించి అక్కడ విఫలమైన వారికి హంస లో చోటు లేదని స్పష్టం చేశారు. అలాగే పదవులు కోసం రూ. 40వేలు తీసుకున్నారని చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. అసోసియేషన్ అభివృద్ధి కొరకు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందనీ ,కొంత మంది ఇతర యూనియన్స్ వారు హంస అసోసియేషన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్ .సూరి అప్పారావు (సిటి ప్రెసిడెంట్ ) డి .కళ్యాణి ( సిటి సెక్రెటరి ), అరుణ కుమారి (ఉ మెన్ సెక్రెటరి ), .ఏ .నాగ జ్యోతి (సిటి ఉపాధ్యక్షులు), బి .నవ్య కృప (సిటి ఉ పాధ్యక్షులు), బి .సబితా (సహా కార్యదర్శి ), బి ఆర్ జి ఎస్ ఎన్ మూర్తి(సహా కార్యదర్శి), జి .ఎస్.కే రాధిక(జిల్లా ఉపాధ్యక్షులు ), ఎస్.ఏం.నిర్మల కుమారి(జిల్లా ఉ పాధ్యక్షులు), కో ఆప్షన్ ద్వారా ఎన్నుకున్నట్టు తెలిపారు.

# ఉప ఎన్నికల్లోనూ బిజెపి హవా

## ఏడింటిలో నాలుగు కైవసం

**జయ జయహే**

ఐదు రాష్ట్రాలకు సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడు తున్న తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లోనూ బిజెపి సత్తా చాటింది. ఆయా రాష్ట్రాల్లో జరిగిన 7 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలూ వెలువడ్డాయి. ఈ ఏడాది జనవరిలో విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌తో సహా ఆయా సిట్టింగ్ ఎమ్మెల్యేలు మృతిచెందడం వల్ల ఈ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. మహారాష్ట్రలో రాహురి, బారామతి; కర్ణాటకలో బాగల్‌కోట్, దావణగెరె సౌత్; గుజరాత్‌లో ఉమ్రత్, నాగాలాండ్‌లో కోరిడాండ్, త్రిపురలో ధర్మనగర్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. తాజాగా వీటి ఫలితాలు కూడా వచ్చేశాయి. ఈ ఏడింట్లో నాలుగు స్థానాల్లో భారతీయ జనతా పార్టీ జయకేతనం ఎగురవేయగా.. మరో మూడింట్లో కాంగ్రెస్ గెలుపొందింది. మహారాష్ట్రలో ఉన్న బారామతి అసెంబ్లీ స్థానం.. రాజకీయ పలుబడి ఉన్న పవార్ కుటుంబానికి కంచుకోట. సిట్టింగ్ ఎమ్మెల్యే అజిత్ పవార్ జనవరి 28న జరిగిన విమాన ప్రమాదంలో మరణించడంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య, నేషనలిస్ట్ కాంగ్రెస్ అజిత్ వర్గం అభ్యర్థి సునేత్ర అజిత్ పవార్ ఆ స్థానం నుంచి పోటీ చేశారు. 2,18,034 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మరో స్థానం రాహురిలో కాంగ్రెస్ అభ్యర్థి గోవింద్ మొకాతెపై 1,12,587 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి అక్షయ్ శివాజీరావ్ ఘన విజయం సాధించారు. ఇక.. కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో కాంగ్రెస్ నేత ఉమేశ్ హుళ్లప్ప మేటి 22,332 ఓట్ల తేడాతో బీజేపీపై గెలుపొందారు. బీజేపీ తరఫున చరన్‌మితత్ వీరభద్రయ్య(వీరన్న) పోటీ చేశారు. కర్ణాటకలోని దావణగెరె సౌత్‌లోనూ కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. బీజేపీ అభ్యర్థి శ్రీనివాస టి.దాసకరియప్పపై 5,708 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సమర్థ్ మల్లికార్జున విజయం సాధించారు.



## బరువు తగ్గాలనుకుంటున్నారా?

### మీ కిచెన్‌లో ఈ మార్పులు చేయండి చాలు

తరచూ బయటి ఆహారం తినడం, మద్యపానం, ధూమపానం వంటి అలవాట్ల కారణంగా బరువు వేగంగా పెరగటానికి దారితీస్తుంది. బరువు పెరగడానికి అనారోగ్యకరమైన ఆహారం మాత్రమే కారణం కాదు.. క్రమరహిత జీవనశైలి కూడా ఓ కారణమే. దీంతో శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. అధిక బరువు వల్ల అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం వంటి వ్యాధులు దాడిచేస్తాయి. కాబట్టి ఊబకాయం గురించి తెలియకుండా బరువును అదుపులో ఉంచుకోవడం అసాధ్యం. బరువు తగ్గాలనుకుంటే ఆహారాన్ని మార్చుకోవాలి. రోజువారీ వ్యాయామం కూడా చేయాలి. అయితే ఆహారంతో పాటు వంటగదిలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం ముఖ్యం. సరైన ఆహారాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. ప్యాక్ చేసిన ఫుడ్ లేదా ఫాస్ట్ ఫుడ్ కొనకూడదు. ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలను మాత్రమే ఉంచాలి. ఆకలితో ఫ్రిజ్‌ని తెరిచినప్పుడల్లా, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే మీకు కనిపిస్తుంది. బరువు తగ్గాలంటే ఆహారంలో నూనెను తగ్గించాలి. ఇష్టం వచ్చినంత నూనె పోయకండి. ఒక చెంచా నూనె ఉపయోగించండి. నూనె, ఉప్పు, పంచదారను మితంగా ఉపయోగించడం వల్ల కూడా బరువు నివారించవచ్చు. అలాగేపప్పులు, చేపలు, మాంసాన్ని ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటితో సలాడ్ చేసుకోవడం మర్చిపోవద్దు. విడిగా సలాడ్ తయారు చేయలేకపోయినా, దోసకాయ, టమోటా, ఉల్లిపాయ వంటి పండ్లు, కూరగాయలను కట్ చేసి తినడానికి ఉపయోగించాలి. భోజనం సమయంలో చిన్న ప్లేట్లు వాడాలి. అన్ని రకాల ఆహారాన్ని తీసుకోండి కానీ తక్కువ పరిమాణంలో తీసుకోండి. ప్లేట్ నిండా ఆహారం తీసుకుంటే కడుపుతోపాటు మనస్సు రెండింటినీ నింపుతుంది.
మైదా, శీతల పానీయాలు, పంచదార, ఐస్‌క్రీం, కుకీస్ వంటి ఆహారపదార్థాలు ఎంత తక్కువ తింటే అంత మంచిది. ఇంట్లో కేలరీల ఆహారాలు ఉంచుకోకూడదు. మీరు రుచికరమైన ఆహారం తినాలనుకుంటే, ఇంట్లో తయారు చేసుకోని తినవచ్చు.

# ఆన్‌లైన్ ఆఫర్ల జాతర

## అధికంగా ఆదా చేసుకోవాలంటే ఈ టిప్స్ పాటించండి

ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫాంలు మళ్లీ కళకళలాడుతున్నాయి. పంద్రాగస్టు వేడుకలు సమీపించడంతో అన్ని ప్రముఖ ఈ-కామర్స్ సైట్లు ఫెస్టివల్ సేల్స్ ను ప్రారంభించాయి. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మింత్రా, అజియో వంటి ప్లాట్ ఫారం సేల్స్ ప్రారంభించాయి. రానున్నది కూడా పండుగల సీజన్ కావడంతో ఇంకా సేల్స్ కొనసాగే అవకాశం ఉంది. వినాయక చవితి, దసరా, దీపావళి వరకూ సేల్స్ కొనసాగుతూనే ఉంటాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఆఫర్లు ఉంటాయి కాబట్టి కొనుగోలుదారులు కూడా వీటిపై ఆసక్తి చూపుతారు. అయితే ఇటువంటి సేల్స్ లో మీరు మరింత ఎక్కువగా ఆదా చేసుకునే అవకాశాలుంటాయి. అవగాహన లేకపోతే నష్టపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఆన్ లైన్ ప్లాట్ ఫారంలలో షాపింగ్ చేసే వారికి ఇటువంటి బిగ్ సేల్స్ సమయంలో మోస పోకుండా.. ఎక్కువగా ఆదా చేసుకోవడానికి అవసరమయ్యే టిప్స్ మీకు అందిస్తున్నాం. ఇంకెందుకు ఆలస్యం చదివేయండి..




**అధికారిక వెబ్ సైట్లు..**
ప్లాట్ ఫాం ఏదైనా గానీ అది అసలుదా.. నకిలీదా అనేది తనిఖీ చేసుకోవాలి. డిజిటల్ మార్కెటింగ్ బాగా పెరిగాక.. ఆఫర్లు, డీల్స్ పేరిట సోషల్ మీడియా పోస్టులు పెరిగిపోతున్నాయి. వాటిపై క్లిక్ చేస్తే నకిలీ వెబ్ సైట్లలోకి మిమ్మల్ని తీసుకెళ్లి మోసం చేస్తాయి. అందుకే అధికారిక విక్రయ పేజీల్లో మాత్రమే షాపింగ్ చేయండి. అందులోనే ఆఫర్లు, తగ్గింపులు, క్యాష్ బ్యాక్ లను తనిఖీ చేసి, సద్వినియోగం చేసుకోండి.

**ప్లే గేమ్స్.. ఎర్న్ రివార్డ్స్..**
చాలా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు పండుగ విక్రయాల సమయంలో ఉత్సాహభరితమైన గేమ్‌లు, పోటీలను కలిగి ఉంటాయి. వీటిలో ఉచితంగా పాల్గొనొచ్చు. మీరు గెలిచినప్పుడు కాయిన్స్, వాలెట్ బ్యాలెన్స్, రివార్డు పాయింట్‌లు వస్తాయి. వాటిని రీడీమ్ చేసుకోవడం ద్వారా మీ బిల్లు తగ్గుతుంది. కొన్ని సందర్భాల్లో నగదు బహుమతులు కూడా వస్తాయి.



**సబ్ స్క్రిప్షన్..**
మెంబర్‌షిప్ లేదా సబ్‌స్క్రిప్షన్ (అమెజాన్ ప్రైమ్, ఫ్లిప్‌కార్ట్ ప్లస్/ప్రీమియం, మింత్రా ఇన్‌సైడర్ మొదలైనవి) కలిగి ఉండటం వలన ప్రత్యేకమైన ఆఫర్‌లు, మెరుగైన తగ్గింపులు, విక్రయానికి ముందస్తు యాక్సెస్ వంటి అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. కంపెనీలు తరచుగా నిర్దిష్ట వినియోగదారులకు విక్రయానికి ముందు ఉచిత ట్రయల్ సభ్యత్వాన్ని అందిస్తాయి. ఈ సమయంలో వివిధ సబ్‌స్క్రిప్షన్ కూపన్‌లు, ఆఫర్‌లను కూడా కనుగొనవచ్చు. ఇది కూడా మీ బిల్లును తగ్గించేందుకు ఉపకరిస్తుంది.

**కూపన్ కోడ్‌లు**
ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు వారి మార్కెటింగ్ అండ్ ప్రమోషనల్ స్ట్రాటజీల ప్రకారం పెద్ద పండుగ విక్రయాల సమయంలో చాలా కూపన్ కోడ్‌లతో వస్తాయి. ఈ కూపన్ కోడ్‌లు మీకు అదనపు డిస్కౌంట్‌లు లేదా క్యాష్‌బ్యాక్ లేదా ఇతర రివార్డ్‌లను అందిస్తాయి. వీటితో సేల్ డిస్కౌంట్‌ల కంటే ఎక్కువ లాభం పొందవచ్చు. మీరు ఉత్పత్తి పేజీలు, అధికారిక విక్రయ వెబ్‌పేజీలు, డీల్ సైట్‌లలో కూపన్ కోడ్‌లను చూడొచ్చు.

**యాప్ ప్రత్యేక ఆఫర్‌లు..**
ప్రయోజనాలను పొందడానికి యాప్‌లో మాత్రమే వర్తించే ఆఫర్‌లు ఉంటాయి. ఎందుకంటే ఎక్కువ మంది కొనుగోలుదారులను షాపింగ్ చేసేది మొబైల్లోనే. అందువల్ల, పండుగ సేల్ వ్యవధిలో ఎల్లప్పుడూ అధికారిక యాప్ లను తనిఖీ చేయండి. అక్కడ ఏమైనా ప్రత్యేకమైన ఆఫర్లు ఉండే అవకాశం ఉంది.

**క్యాష్‌బ్యాక్ సైట్‌లు**
మీకు క్యాష్‌బ్యాక్ అందించే వెబ్‌సైట్‌లు చాలా ఉన్నాయి. పండుగ విక్రయాల సమయంలో అవి అధిక క్యాష్‌బ్యాక్ రేట్లను కలిగి ఉంటాయి. ఇవి ఆన్ లైన్ వ్యాపారుల నుంచి కమీషన్ తీసుకుని మీ వాటాను మీకు క్యాష్ బ్యాక్ చేస్తాయి. అయితే ఇక్కడ నకీలలకు ఆస్కారం ఉంది. అప్రమత్తంగా ఉండాలి. లావాదేవీని ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేసుకోవాలి.

**బ్యాంక్, వాలెట్ ఆఫర్‌లు..**
ఇవి అదనపు పొదుపును అందిస్తాయి. ముఖ్యంగా పండుగ విక్రయాల సమయంలో వీటికి ఎక్కువ అవకాశం ఉంటుంది. బ్యాంక్ ఆఫర్‌లు మీకు తక్షణ తగ్గింపులను అందిస్తాయి, అయితే వాలెట్ ఆఫర్‌లు మీకు క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. బ్యాంక్ ఆఫర్‌లు క్రెడిట్ కార్డ్‌లు (మెరుగైన తగ్గింపులు), డెబిట్ కార్డ్‌లు, ఈఎంఐ, ఈఎంఐ యేతర షాపింగ్‌లపై అందిస్తాయి.

**అధిక విలువైన ఉత్పత్తులను షాపింగ్ చేయండి..**
అధిక విలువైన ఉత్పత్తులకు అధిక తగ్గింపులు లభిస్తాయి. ఎందుకంటే అవి మెరుగైన రాబడికి సహాయపడతాయి. ఇవి మొబైల్‌లు, రిఫ్రిజిరేటర్‌లు, వాషింగ్ మెషీన్‌లు, ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్‌లు, ఫర్నీచర్, ల్యాప్‌టాప్‌లు మొదలైనవి కావచ్చు. ఇంతకు ముందు చెప్పినట్లుగా, బ్యాంక్ ఆఫర్‌లు పెద్ద ఆర్డర్‌లపై ఎక్కువ తగ్గింపులను ఇస్తాయి కాబట్టి మీరు ఇక్కడ కూడా ఎక్కువ ఆదా చేస్తారు.

**ముందుగా బుక్ చేయండి ..**
చాలా మంది నామమాత్రపు రేటుతో విక్రయానికి ముందు విక్రయ ధరల వద్ద ఎంపిక చేసిన ఉత్పత్తులను ప్రీ-బుకింగ్ చేయడానికి అనుమతిస్తారు. సేల్ సమయంలో మీరు మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. ఇక్కడ విక్రయ సమయంలో ధరతో సంబంధం లేకుండా మీకు ఆసక్తి ఉన్న ఉత్పత్తిని అదే విక్రయ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఆ ఉత్పత్తికి అధిక డిమాండ్ ఉన్నట్లయితే, విక్రయం పెరుగుతున్న కొద్దీ దాని విక్రయ ధర పెరగవచ్చు. ఈ సమయంలో ప్రీ-బుకింగ్ మీకు సహాయపడుతుంది. అలాగే, మీరు 'అవుట్-ఆఫ్-స్టాక్' సమస్యల నుంచి తప్పించుకోవచ్చు.
వీటితో పాటు కొత్త యూజర్ ఆఫర్లు, ఎక్స్ చేంజ్ ఆఫర్లు, ఫస్ట్ డే, లాస్ట్ డే ఆఫర్లు మీకు అదనపు నగదును ఆదా చేయడానికి ఉపకరిస్తాయి.

# దేశంలోనే అత్యంత పొడవైన రైలు మార్గాలు



**ఏమిటో తెలుసా?**

భారతదేశంలో ప్రతిరోజూ చాలా మంది రైలులో ప్రయాణిస్తుంటారు. కొందరు వ్యక్తులు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి 1 గంట పడుతుంది. మరికొందరు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి 2 నుండి 3 రోజులు ప్రయాణం చేస్తారు. అయితే ఆసేతు హిమాచలం అంటే కన్యాకుమారి నుంచి కాశ్మీర్, ఈశాన్య భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకూ ప్రయాణించడానికి రైళ్లకు చాలా సమయం పడుతుంది. వీటిలో 2 నుంచి 3 రోజులు ప్రయాణించే అనేక రైళ్లు ఉన్నాయి. ఇందులో అతి సుదీర్ఘంగా ప్రయాణించే 5 రైళ్లు ఉన్నాయి. ఈ రోజు మనం భారతీయ రైల్వేలలో ఎక్కువ దూరం ప్రయాణించే రైళ్ల గురించి తెలుసుకుందాం..

**వివేక్ ఎక్స్‌ప్రెస్**
భారతదేశంలో ఎక్కువ దూరం ప్రయాణించే రైళ్లలో వివేక్ ఎక్స్‌ప్రెస్ పేరు కూడా ఉంది. ఈ రైలు అస్సాంలోని దిబ్రూఘర్ నుంచి తమిళనాడులోని కన్యాకుమారి వరకూ దాదాపు 4,200 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. రైలు వారానికోసారి నడుస్తుంది. ఈ రైలులో ప్రయాణాన్ని పూర్తి చేయడానికి సుమారు 80 గంటలు పడుతుంది. ఈ రైలు మార్గంలో 50 సార్లు కంటే ఎక్కువ ఆగుతుంది. ఈ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు అస్సాంలోని పచ్చని తేయాకు తోటల నుంచి కన్యాకుమారిలోని ఇసుక బీచ్‌ల వరకు ఉండే అందమైన దృశ్యాలను ప్రయాణికులు చూడవచ్చు.

**హిమసాగర్ ఎక్స్‌ప్రెస్**
హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ అనేది తమిళనాడులోని కన్యాకుమారి నుంచి జమ్మూ కశ్మీర్‌లోని కత్రా వరకు నడిచే వారపు రైలు. ఇది దాదాపు 3,800 కి.మీ.ల దూరాన్ని కవర్ చేస్తుంది. ఇది పొడవైన రైల్వే మార్గం. ఈ రైలు తన ప్రయాణాన్ని పూర్తి చేయడానికి సుమారు 73 గంటల 5 నిమిషాలు తీసుకుంటుంది. హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ 12 రాష్ట్రాల గుండా వెళుతుంది. 71 స్టేషన్లలో ఆగుతుంది. కత్రాలోని వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించే ప్రయాణికులకు ఈ రైలు ఉత్తమ ఎంపిక.

**దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్**
సుదీర్ఘంగా ప్రయాణించే రైళ్లలో దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్ పేరు కూడా చేర్చబడింది. అస్సాంలోని న్యూ టిన్సుకియా నుంచి బయలుదేరి చివరి గమ్యస్థానానికి చేరుకునే ఈ రైలు 3,547 కి.మీ. ప్రయాణాన్ని పూర్తి చేయడానికి సుమారు 68 గంటలు పడుతుంది. మార్గంలో 35 స్టాప్‌లు ఉన్నాయి. దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ, ప్రయాణికులు గౌహతి, కోల్‌కతా, బెంగళూరు, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల ద్వారా సుందరమైన ప్రయాణాన్ని ఆనందిస్తారు.

**కేరళ సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్**
కేరళ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ కేరళలోని తిరువనంతపురంను పంజాబ్‌తో కలుపుతూ 3,398 కి.మీ ప్రయాణిస్తుంది. ఈ ఎక్స్ ప్రెస్ తన గమ్యాన్ని చేరుకోవడానికి దాదాపు 54 గంటల 25 నిమిషాల సమయం పడుతుంది. యాత్రికులు భారతదేశం దక్షిణ, ఉత్తర ప్రాంతాల మధ్య ఉండే అందమైన ప్రదేశాలను చూడవచ్చు.

**సిల్చార్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్**
ఈ రైలు ప్రతివారం సిల్చార్, అస్సాం, సికింద్రాబాద్, గౌహతి మీదుగా తెలంగాణలో నడుస్తుంది. ఇది 2,875 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది. అలాగే ఈ ట్రైన్ ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 54 గంటల 45 నిమిషాలు పడుతుంది.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com